www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శుక్రవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 13, డిసెంబర్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 6 సంచిక: 194, పేజీలు: 12, వెల: రూ.5/-



## లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేసి తీసుకువెళ్లడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 12
లగచర్ల రైతు హీర్యా నాయక్ ను గురువారం నాడు చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు, ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని పోలీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి నివేదికను వెంటనే సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన సీఎం.ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాగా రైతు కు సంకెళ్లు వేసిన సంఘటనపై ప్రతి పక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

## 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారతీయుడు గుకేశ్



- గుకేశ్‌కు రాష్ట్రపతి, ప్రధాని అభినందనలు
- మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్
- గుకేశ్ పేరు సుస్థిరంగా నిలుస్తుందన్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,డిసెంబర్ 12(వెలుతురు): భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు.

మిగతా..2లో

## కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ



- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ, (వెలుతురు): దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో

మిగతా..2లో

## మోదీ నాయకత్వంలో భారత్‌లో గణనీయమైన పురోగతి



- ప్రపంచంలో అత్యంత వేగంగా భారత్ అభివృద్ధి
- డిజిటల్ ఆవిష్కరణలతో అత్యంత పురోగతి
- సాంకేతికత, మౌలిక సదుపాయాలు,
- భారత ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు

న్యూఢిల్లీ,(వెలుతురు): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. భారతదేశం

మిగతా..2లో



## సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ
- రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12(వెలుతురు):
సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్? రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలతో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- వన్ నేషన్ - వన్ ఎలక్షన్
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12(వెలుతురు):
జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే

మిగతా..2లో

# పొరపాట్లకు లేకుండా సర్వే..

- ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం
- సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం
- కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్
- మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు
- దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు



హైదరాబాద్,డిసెంబర్ 12 (వెలుతురు):
ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా..2లో

### సంక్రాంతిలోపే

# కేబినెట్ విస్తరణ!!

- ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ హైకమాండ్
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చ
- క్యాబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం



హైదరాబాద్,డిసెంబర్ 12 (వెలుతురు):
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో

మిగతా..2లో

## జర్నలిస్ట్‌ను నేను కొట్టడం తప్పే..!

- మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు
- ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది
- మీడియా ముసుగులో నాపై దాడికి అవకాశం ఉందని ఆలోచించా
- జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు నేను చాలా బాధపడుతున్నా
- ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు
- అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నా
- కానీ.. నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు?
- నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తా
- నిజ జీవితంలో నటించను.. ఆ అవసరం కూడా నాకు లేదు
- మరో ఆడియో వదిలిన మోహన్ బాబు



హైదరాబాద్, డిసెంబర్ 12 (వెలుతురు):
జల్‌పల్లిలోని తన నివాసంలోకి మంచు మనోజ్ వెంట చొరబడిన జర్నలిస్ట్‌పై దాడి చేయడం తప్పేనని సీనియర్ నటుడు మోహన్ బాబు అంగీకరించారు. మంచు ఫ్యామిలీలో గత ఐదు రోజుల నుంచి వివాదం కొనసాగుతుండగా.. మంగళవారం రాత్రి గేట్లు తోసుకుంటూ తన అనుచరులు, మీడియా సభ్యులతో కలిసి మంచు మనోజ్ ఇంట్లోకి ప్రవేశించాడు.

మిగతా..2లో



## బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను అరెస్ట్ చేయడం దుర్మార్గం: కేటీఆర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 12:
తాండూర్ గిరిజన హాస్టల్‌లో విషాహార బాధిత పిల్లలను పరామర్శించడానికి గురువారం వెళ్తున్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పార్టీ సీనియర్ నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పసిబిడ్డలకు కనీసం ఆహారం పెట్టలేని అమానవీయ ప్రభుత్వం, అరెస్టుల పేరుతో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు,

ప్రజా పాలన అంటే ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడమేనా? అని ప్రశ్నించారు,

ఆడబిడ్డలను పరామర్శించే ప్రయత్నాన్ని అడ్డుకుంటున్న ఈ అమానవీయ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని కేటీఆర్ అన్నారు.

ప్రభుత్వ బాధ్యతను గుర్తుచేస్తున్న ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం కాకుండా, పసిబిడ్డలకు పోషకాహారం అందించడం, సరైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టడం మంచిదని కేటీఆర్ హితవు పలికారు,బిఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని కేటీఆర్ తెలిపారు, రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ప్రజలకు నమ్మకం పోయిందని కేటీఆర్ విమర్శించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

మిగతా..2లో

## ఆర్టీసీ సర్వీస్ రిమూవల్ కేసులపై త్రీ సభ్య కమిటీ ఏర్పాటు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- త్రీ సభ్య కమిటీ చైర్మన్‌గా సంజయ్ కుమార్,
- సభ్యులుగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య లు
- ఆర్టీసీ ఉద్యోగుల సర్వీస్ సమస్యల పరిష్కారం కోసం త్రీ సభ్య కమిటీ




(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 12:
ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు నిత్యం ఆర్టీసీకి సంబంధించిన సర్వీసు రిమూవల్ కేసుల పై స్పందించి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులలో సర్వీస్ నిమిత్తం వివిధ కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. లేబర్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్‌గా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య సభ్యులుగా ఈ త్రిసభ్య కమిటీ పనిచేయనుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,ఆర్టీసీలో ఉన్న ఉద్యోగుల్లో గతంలో సర్వీస్ రిమూవల్ కేసులు నమోదైన వాటిపై ఈ త్రి సభ్య కమిటీపరిశీలించనుందన్నారు.

ఇప్పటికే ప్రజావాణిలో ఆర్టీసీకి సంబందించిన సర్వీస్ రిమువల్ కేసుల విషయమై ఫిర్యాదులను ఈ త్రిసభ్య కమిటీ పిలిచి రివ్యూ చేయనుంద ని తెలిపారు,త్రిసభ్య కమిటీ కేసులో ఉన్న మెరిట్స్ ను బట్టి ఆర్టీసీ యాజమాన్యానికి రికమెండ్ చేయనుందని రవాణా శాఖ మంత్రి ప్రభాకర్ పేర్కొన్నారు.

## రైతుకు బేడీలు వేయడంపై మండిపడిన బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 12:
రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తుందనడానికి ఉదహరణ గురువారం రైతుకు బేడీలు వేయడమేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. లగచర్ల రైతులను జైల్లో పెట్టడమే కాకుండా గిరిజన రైతు గుండెనొప్పితో ఆసుపత్రి తీసుకెళ్లమంటే బేడీలు వెల్లి తీసుకెల్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాసం హెచ్చరించారు. రైతు రాజ్యం తెస్తామన్న రేవంత్ రెడ్డి. ఇవాల్టి ఘటనతో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. యావత్ తెలంగాణ సమాజం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోందని వెంకటేశ్వర్లు తెలిపారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు రేవంత్ రెడ్డి నాటకం ఆడుతున్నారని ఆరోపించారు.



నాటకాలు కట్టిపెట్టి.. ప్రజాపాలన సాగించాలని కాసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను అరెస్ట్ చేయడం దుర్మార్గం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు మేలు బదులు కీడు జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు, అందుకే రాష్ట్రంలో ఓ సంవత్సరంలోనే వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పై తీవ్ర పోరాటం చేస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు, కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదని ప్రజాకంటక పాలన అంటూ కేటీఆర్ మండిపడ్డారు,

## 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారతీయుడు గుకేశ్

మొదటిపేజీ తరువాయి..

చివరిదైన 14వ గేమ్‌లో చైనాకు చెందిన లిరెన్‌ను ఓడించిన గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నాడు. అత్యంత చిన్న వయసులో 18 ఏళ్లకే గుకేశ్ ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. మొత్తం 14 గేమ్‌లలో గుకేశ్ 3, లిరెన్ 2 గేమ్‌లో విజయం సాధించారు. తొమ్మిది గేమ్‌లు డ్రా అయ్యాయి. ఈ క్షణం కోసం తాను పదేళ్లుగా కలలు కన్నానని గుకేశ్ అన్నాడు. తన కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ విజయాన్ని తాను ఊహించలేదని, ఈ ఘనత సాధించగానే భావోద్వేగానికి లోనయ్యానన్నాడు. తన దృష్టిలో లిరెన్ నిజమైన ప్రపంచ ఛాంపియన్ అని పేర్కొన్నాడు. లిరెన్‌కు అతను




ధన్యవాదాలు తెలిపాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన గుకేశ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా వారు ట్వీట్ చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలిచినందుకు గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు... మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్ చేశారు. గుకేశ్ విజయం చారిత్రాత్మకమైనది... ఎంతోమంది యువతకు ప్రేరణనిచ్చేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గుకేశ్ అద్భుతమైన విజయం సాధించారని ప్రశంసించారు. అతడి అసమాన ప్రతిభ, కృషి, సంకల్పాల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఈ విజయం చెస్ చరిత్రలో గుకేశ్ పేరును సుస్థిరం చేయడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కాగా, చెస్‌కు, భారత్‌కు, డబ్ల్యుసీఏకు, తనకూ ఇది గర్వించదగ్గ విషయమని విశ్వనాథన్ ఆనంద్ పేర్కొన్నారు.

## పొరపాట్లకు లేకుండా సర్వే..

మొదటిపేజీ తరువాయి..

జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తూల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

## అణు విద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం

### 60 ఏళ్లలో సాధించలేనిది.. రెండు దశాబ్ధాల్లో సాధించాం

### వచ్చే పదేళ్లలో మూడు రెట్లు పెరగనున్న అణుశక్తి సామర్థ్యం

### కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్

### లోక్‌సభలో సమావేశాల్లో ప్రకటన

న్యూఢిల్లీ,డిసెంబర్ 12(వెలుతురు):
భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం



తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్ధాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపపడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

## జర్నలిస్ట్‌ను నేను కొట్టడం తప్పే..!

మొదటిపేజీ తరువాయి..

అదే సమయంలో అక్కడికి వచ్చిన మోహన్ బాబు ముందు మైక్ పెట్టిన ఒక జర్నలిస్ట్.. ‘ఈ ఇష్యూపై మీరు ఏం చెప్తారు?’ అని ప్రశ్నించారు. దాంతో సహనం కోల్పోయిన మోహన్ బాబు.. ఆ మైక్‌ను తీసుకుని జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో జర్నలిస్ట్ తలకి గాయమై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జర్నలిస్ట్‌పై దాడి తర్వాత మోహన్ బాబు కూడా అస్వస్థతకి గురై.. ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం గురువారం డిశ్చార్జ్ అయ్యారు.

ఈ క్రమంలో ఇంటికి వెళ్లిన మోహన్ బాబు.. ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇందులో ఫ్యామిలీ వివాదంపై క్లారిటీ ఇవ్వడంతో పాటు జర్నలిస్ట్‌పై దాడి, దానికి గల కారణాన్ని కూడా మంచు మోహన్ బాబు వెల్లడించారు. దాడి ఘటనపై చింతిస్తున్నట్లు కూడా ఆయన చెప్పుకొచ్చారు. “మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు. ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది. మీడియా ముసుగులో నాపై దాడి చేసే అవకాశం ఉందని ఆలోచించా.. జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు నేను చాలా బాధపడుతున్నాను. ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు.. అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నాను. కానీ.. నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు? నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తాను. నిజ జీవితంలో నటించను.. ఆ అవసరం కూడా నాకు లేదు” అని మంచు మోహన్ బాబు వెల్లడించారు. ‘నా ఇంట్లోకి చొరబడి నా ప్రశాంతతని దెబ్బతీశారు. ఒకవేళ నేను నా ఇంటి గేటు బయట అలా దాడి చేసి ఉంటే నాపై కేసులు పెట్టి అరెస్ట్ చేసుకోవచ్చు. అంతెందుకు నేనే పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోతా. మా కుటుంబంలోని సమస్యని పరిష్కరించుకోవడానికి ఎవరూ మధ్యవర్తులు అవసరం లేదు. మేము కూర్చొని మాట్లాడుకుని .. సమస్యని పరిష్కరించుకుంటాం” అని మంచు మోహన్ బాబు ధీమా వ్యక్తం చేశారు. “మీడియాలో కేవలం నేను కొట్టిన విషయాన్నే ప్రస్తావిస్తున్నారు. నిజమే.. నేను అలా కొట్టడం తప్పే. కానీ.. ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలి కదా? నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. అవన్నీ వదిలేసి.. కేవలం కొట్టిన విషయాన్నే పదే పదే ప్రస్తావిస్తున్నారు” అని మంచు మోహన్ బాబు మండిపడ్డారు. జల్‌పల్లిలో ప్రైవేట్ బౌన్సర్లతో మంచు మనోజ్, మంచు విష్ణు అక్కడ భయానక వాతావరణ సృష్టించారు. దాంతో ఇప్పటికే ఈ ఇద్దరిపై సొంత పూచీకత్తుతో బైండోవర్ చేసిన పోలీసులు.. మోహన్ బాబుని కూడా విచారణకి పిలిచారు. కానీ.. తెలంగాణ హైకోర్టు నుంచి డిసెంబరు 25 వరకూ పోలీసుల విచారణ నుంచి మోహన్ బాబు మినహాయింపు తెచ్చుకున్నారు.

## కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అవ్హాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది.

ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరఫున న్యాయవాదులు వ్యతిరేకించారు.

## మోదీ నాయకత్వంలో భారత్‌లో గణనీయమైన పురోగతి

మొదటిపేజీ తరువాయి..


సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు.. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్.. ‘మేక్ ఇన్ ఇండియా’, ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.. దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ది చెందిన భవిష్యత్తు వైపు నడిపించడంలో ప్రధాని మోదీ అంకితభావాన్ని నొక్కిచెప్పిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. యాదృచ్ఛికంగా, తను ప్రధానమంత్రి మోడీతో తరచుగా సంప్రదింపులు జరుపుతానని.. మేము అనేక విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపారు.. వాస్తవానికి, మేక్ ఇన్ ఇండియా.. ఆయన చొరవ గొప్పది%ా% అంటూ పేర్కొన్నారు. మోదీ భవిష్యత్తును చూసే వ్యక్తి.. మేము అతనితో ఈ అవకాశాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతాము.. అలా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అంటూ పేర్కొన్నారు. ప్రపంచంలో భారతదేశం అద్భుతమైన వృద్ధిని గుర్తిస్తూ.. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలను కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. “భారత్‌ను ఈ అభివృద్ధి వైపు, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దిశగా ప్రధాని ఎల్లవేళలా కృషి చేస్తున్నారు.. ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి” అంటూ పేర్కొన్నారు.

“అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శిస్తోంది.. ఇది మిమ్మల్ని అభినందించాల్సిన విషయం” అని పుతిన్ నొక్కిచెప్పారు.. ఆర్థిక విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపడంలో భారతదేశం సాధించిన విజయాన్ని ఎత్తిచూపారు.
భారతదేశం డైనమిక్ గ్రోత్ మరియు హైటెక్ పరిశ్రమలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం కోసం ఎక్కువగా గుర్తింపు పొందుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదనంగా, పుతిన్ నుంచి ఈ ప్రశంసలు రష్యా %-% భారతదేశం మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక బలాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా, 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన ‘మేక్ ఇన్ ఇండియా’ ప్రచారం.. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ఈ చొరవ భారతదేశాన్ని స్వయం-ఆధారిత దేశంగా (ఆత్మనిర్భర్ భారత్) మార్చడంపై దృష్టి సారించింది.. చివరికి దేశం ఎగుమతులను ప్రపంచవ్యాప్తంగా పెంచడంతోపాటు గణనీయమైన వృద్ధిని సాధించింది..

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం



ఉన్నది.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది.
నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

## ఖమ్మంలో వృద్ధ దంపతుల హత్య మిస్టరీని చేధించిన పోలీసులు

ఖమ్మం,డిసెంబర్ 12(వెలుతురు):
ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగిన వృద్ధ జంట హత్య మిస్టరీని పోలీసులు చేధించారు. ఓ నిందితుడి ఫోన్‌కాల్ ఆధారంగా పక్షం రోజుల వ్యవధిలోనే పోలీసులు ఈకేసులో పురోగతి సాధించారు. వృద్ధ దంపతులను బంగారం, డబ్బు కోసమే హత్య చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. జగ్గయ్యపేటకు చెందిన నేర ప్రవృత్తి కలిగిన ఓ నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కొత్త కొత్తూరులో 15 రోజుల కిందట వృద్ధ దంపతులు యర్ర వెంకటరమణ, కృష్ణకుమారి తమ సొంతింట్లో దారుణహత్యకు గురయ్యారు. హత్యకు సంబంధించి ఆనవాళ్లు లభించకుండా నిందితులు పక్కా పథకం ప్రకారం వ్యవహరించటంతో పోలీసులకు ఈ కేసు సవాల్‌గా మారింది. మూడు నెలల క్రితం వృద్ధ దంపతులు అనారోగ్యం బారిన పడి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ సమయంలో వారిని దొంగల ముఠా సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఫోన్ నంబర్ తీసుకున్నారు. కొత్త కొత్తూరులోని ఆ దంపతుల భవన సముదాయంలో అద్దెకు ఇళ్లు ఉన్నాయని తెలుసుకుని ఇద్దరు మహిళలు తరచూ అక్కడికి వెళ్లేవారు. మహిళలకు దంపతులు పలుమార్లు తమ ఇంట్లోనే భోజనం పెట్టడంతో వీరంతా కలిసిపోయారు. అతి త్వరలోనే ఇంట్లో అద్దెకు దిగుతామని వృద్ధులను నమ్మించారు. ఇందులో భాగంగానే నవంబర్ 27న రాత్రి నలుగురు వచ్చి దంపతులను మట్టుబెట్టారు. ఈ కేసును ఛేదించేందుకు సీపీ సునీల్‌దత్ ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కాల్ డేటా, సీసీ కెమెరాల పరిశీలనకు ప్రత్యేక బృందాలను నియమించారు. సుమారు పది రోజుల పాటు ఎలాంటి ఆధారాలు లభించలేదు. నలుగురిలో ఓ నిందితుడు చివరగా వెంకట రమణకు ఫోన్ చేసిన నంబర్ ఆధారంగా కేసు దర్యాప్తును పోలీసులు ప్రారంభించారు. నిందితుడు తన ఫోన్‌తో పాటు మిగిలిన ముగ్గురి ఫోన్లను ఒక్కొక్కటి ఒక్కోచోట పడేయటంతో కాల్ డేటా, జీపీఆర్ఎస్‌తో మరికొన్ని ఆధారాలు సేకరించారు. మూడు ఫోన్లలో ఓ ఫోన్ నంబర్ జగ్గయ్యపేట వాసి పేరిట నమోదవటంతో పూర్తి వివరాలు రాబట్టారు. పోలీసు శాఖలో అతడిపై కేసుల వివరాలు సేకరించారు. సదరు వ్యక్తిపై 2012లో హత్య కేసు నమోదైందని తెలుసుకోవటంతో తమదైన శైలిలో దర్యాప్తు సాగించారు. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. నిందితులను గురువారం మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశముంది.

## సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ!!

మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది..

అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్‌గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.


అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పుడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణతో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..

## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో
# ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానం

**మేడ్చల్-మల్కాజ్‌గిరి(వెలుతురు న్యూస్):**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ శాఖాధికారి డా. టి. రఘునాథ్ స్వామి గారు కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో హెూనోరారియం మరియు కాంట్రాక్ట్ పద్ధతిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ - 03, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 18, ట్యూటర్ - 04, సీనియర్ రెసిడెంట్ 14 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.



ఆసక్తి ఉన్న అభ్యర్థులు,వాకిన్ ఇంటర్వ్యూకి హాజరై, తమ విద్యాసంబంధమైన / కమ్యూనిటీ పత్రాలు-డాక్యుమెంట్లు మరియు రెండు సెట్లు జిరాక్స్ కాపీలను తీసుకుని రాబోవటు ఇంటర్వ్యూలో పాల్గొనాలి.
మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరగనుంది. మరిన్ని వివరాలకు జిల్లా అధికారిక వెబ్సైట్‌ను (https://medchal-malkajgiri.telangana.gov.in) సందర్శించవచ్చు.
తేదీ: 13-12-2024
సమయం: ఉదయం 11:00 గంటలకు
స్థలం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, మొదటి అంతస్తు, F1, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అంతాయిపల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా.




## సచివాలయంలో ప్రారంభమైన
# ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 12:**
రాష్ట్ర సచివాలయంలో గురువారం నుంచి సచివాలయ ఉద్యోగులకు ఫేస్ రికగ్నిషన్ మిషన్లను అందుబాటులోకి అధికారులు తీసుకొచ్చారు,సచివాలయంలో పని చేసే ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను సైతం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫేషియో టెక్నాలజీ ద్వారా హాజరు నమోదు చేస్తారు, తద్వారా సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటిస్తారు.కాగా ఇటీవలి కాలంలో సచివాలయ ఉద్యోగులు సరైన సమయానికి హాజరు కావడం లేదని అధికారులు గుర్తించిన మీదట ఈ ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ ను ఏర్పాటు చేశారు, అయితే సచివాలయంలో గురువారం నుంచి ఫేస్ రికగ్నైజేషన్ సేవలు అందుబాటులోకి రావడంతో ఉద్యోగులు హాజరు ఫేస్ రేకగ్నిషన్ ద్వారా ప్రారంభం అయ్యాయి,




## ఈనెల 16 వరకు అందుబాటులో
# ఉండని ధరణి పోర్టల్ సేవలు

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 12:**
రాష్ట్రంలో ధరణి పోర్టల్ సేవలు ఈనెల 16 వరకు అందుబాటులో ఉండవని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ధరణి పోర్టల్ డేటా బేస్‌లో మార్పుల నేపథ్యంలో సేవలను నిల్పివేస్తున్నట్లుగా అధికారులు వెల్లడించారు, ధరణి పోర్టల్ లో డేటా బేస్ అప్ గ్రేడ్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ధరణిపోర్టల్ సేవలను ఈనెల 16వరకు అందు బాటులో ఉండవని రైతులు గమనించాలని అధికారులు పేర్కొన్నారు.

## పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు
# చట్టాలపై అవగాహన అవసరం: జడ్జి శ్రీదేవి

**వెలుతురు, అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 12:**
చట్టాలు. మానవ హక్కుల పట్ల విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి.డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి పి, శ్రీదేవి తెలిపారు. గురువారం నాడు జస్టిస్ శ్రీ దేవి అబ్దుల్లా పూర్ మెట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా




ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా తో పాటు అన్ని హక్కుల పై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రయత్నాల్ని చేయాలని కోరారు. అంతే కాకుండా విద్యార్థులకు నేటి పరిస్థిలదృష్ట్య చెడు అలవాట్లు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

- తెలంగాణలో మొదటగా 2007లో విజయ శాంతి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
- 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు చోట్ల తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణలు
- 2024 అక్టోబర్‌లో ఈఆర్‌సి భవనంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఈఆర్‌సి చైర్మన్‌గా ఉన్న శ్రీరంగారావు
- నేడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం

## తెలంగాణలో "తల్లి విగ్రహం"కి
# పలు రూపాలు








**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో,డిసెంబర్ 12:**
తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పలు విధా లుగా జరిగింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తప్పు పడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. అయితే ఇంతకు ముందు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణలు పలు సందర్భాల్లో పలు విధాలుగా జరిగాయి, అందులో భాగంగానే మరో తెలంగాణా ఆత్మగౌరవ ప్రతీక అంటూ తన్నీరు శ్రీరంగ రావు, ( మాజీ ఈ ఆర్ సి చైర్మన్ )26 అక్టోబర్ 2024న తెలంగాణ ఈఆర్‌సి భవన్‌లో అధికారికంగా చైర్మన్ హెూదాలో తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంను నిర్వహించారు. ఐతే అప్పట్లో ఆయన తన పదవీ విరమణకు 3 రోజుల ముందు ఈ సాహసోపేత నిర్ణయం చేశారు, అది కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనే రెండు నెలల క్రితమే తెలంగాణా తల్లి విగ్రహం అధికారికంగా ఆవిష్కరణ జరిగినట్లు అయ్యింది, ఇది ఇలావుండగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో మొదట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో సుధాగానీ వెంకటేశం గౌడ్ ఆధార్యంలో ఆనాటి తల్లి తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు విజయ శాంతి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు



చేసిన మొదటి తెలంగాణ తల్లి విగ్రహం గా చెప్పవచ్చు, 2007 వ సంవత్సరం లో ఏర్పాటు చేశారు. అనంతరం 2014 వ సంవత్సరం లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ తమదైన శైలిలో తెలంగాణ తల్లి విగ్రహానికి రూప కల్పన చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టించి కార్య క్రమాలను నిర్వహించింది. గడిచిన ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తో తెలంగాణ తల్లి విగ్రహం పై ప్రత్యేక దృష్టి పెట్టి తెలంగాణ తల్లి విగ్రహాన్ని సామాన్య మహిళా రూపంగా తయారు చేయించి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు రోజును పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా 17 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. దీంతో తెలంగాణ తల్లి విగ్రహం పై ఆయా పార్టీల మధ్య విమర్శ ప్రతి విమర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పలు రూపాలకు నిలయం కావడం పట్ల సర్వత్రా చర్చ జరుగుతోంది.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్దీకరించాలి

### బేసిక్ పే అమలు చేసి...ఉద్యోగ భద్రత కల్పించండి
### బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**మహబూబ్ నగర్ జిల్లా వెలుతురు డిసెంబర్ 12:**
ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్దీకరించాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.
సమగ్ర శిక్షలో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఏండ్ల తరబడిగా వారు చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని, వారిని క్రమబద్ధీకరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని, ప్రజపాలనలో నైనా వారికి న్యాయం చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని, ఇపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పే స్కేల్ ఇస్తున్నారని, ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు.
తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా వారికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు.
ప్రతి ఉద్యోగికి 10 లక్షల రూపాయల జీవిత బీమాతో పాటు



ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని,
స్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు.
ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించి,12 నెలల వేతనం ఇవ్వాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ముఖ్యమంత్రి తో మాట్లాడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.
ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జెఏసి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, చంద్ర శేఖర్, ఖాజా మైనోద్దిన్, శంకరమ్మ, గీతారాణి, అమృతమ్మ, బిసి పొలిటికల్ జెఏసి నాయకులు మహేందర్ నాయుడు, శివ శంకర్, గౌతమ్ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు చలి నుంచి రక్షణ కోసం దుప్పట్ల పంపిణీ

### - మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 12:**
"మానవ సేవే మాధవ సేవ"గా భావించి మన భాగ్యనగరంలో హాస్పిటల్స్ బయట, ఫుట్ పాత్‌ల మీద ఉంటున్న ఎందరో అభాగ్యులకు చలి నుంచి కనీస రక్షణకు దుప్పట్లు అందించాలనే సంకల్పంతో చింతలకుంటలోని వాసవి శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీ రెసిడెంట్స్ నుంచి సేకరించిన దుప్పట్లను నిన్న రాత్రి గాంధీ హాస్పిటల్ లోపల మరియు సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ఫుట్ పాత్‌లపై ఉంటున్న రెండు వందల మందికి పైగా అవసరార్థులకు మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక సభ్యులు జూపూడి ఉదయ్ శంకర్, యానాల నాగిరెడ్డి మరియు ప్రకాష్ రావులు అందించడం జరిగిందని మాభూమి




నుంచి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సమన్వయకర్త గొర్రెపాటి నరసింహ ప్రసాద్ మరియు కార్యవర్గ సభ్యులు



ఇంజమూరి రఘునందన్ తెలిపారు.

# ముగిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల శిక్షణ తరగతులు

**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 12:**
తెలంగాణ రాష్ట్ర శాసనసభ మరియు శాసనమండలి సభ్యుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం గురువారం ముగిసింది, ఈ సందర్భంగా పర్యాటక %a% భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తారామతి బారాధారి లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తోపాటు తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు. శ్రీధర్ బాబు,మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి.





బండ ప్రకాష్. ఇతర వివిధ పార్టీలకు చెందిన ఎంఎల్ సి, ఎంఎల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కార్యకర్తల స్థానాన్ని ఆక్రమించిన వ్యూహకర్తలు

నేటి కార్పొరేట్ ప్రపంచానికి తగినట్టు రాజకీయ పార్టీలు మారుతున్నాయి. గతంలో పార్టీలోనే వ్యూహకర్తలు ఉండేవారు. పార్టీ విధానాలకు తగినట్టు ఎన్నికల్లో గెలుపు వ్యూహాలు రచించేవారు. అయితే ఇప్పుడు వారు మాత్రమే సరిపోతారని ఏ పార్టీ అనుకోవటంలేదు.. పదు నైన వ్యూహాల కోసం బయటి సంస్థలను ఆశ్రయిస్తున్నాయి. దేశంలోని చాలా రాజకీయ పార్టీలు వ్యూహకర్తల్ని, వ్యూహ సంస్థల్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు వారి సేవ ల్ని పొందుతు న్నాయి. ఈ క్రమంలో పార్టీల పని తీరులో, నాయకుల వ్యవహార శైలిలో మార్పు స్పష్టంగా కనిపి స్తోంది. ముఖ్యంగా సామాన్య ప్రజలతోనే కాకుండా కార్యకర్తలతో భేటీలను నాయకులు తగ్గించు కోవటం ఒక ముఖ్యపరిణామం. ఫలితంగా పార్టీ కార్యకర్తల ద్వారా పబ్లిక్ మూడ్ తెలుసుకునే పద్ధతికి దూరమయ్యారు. దాంతో ప్రజలు ఏమనుకుంటున్నారో వారికి ప్రత్యక్షంగా తెలియటం లేదు. తమ వ్యూహకర్తలో, సంస్థలో ఇచ్చే సమాచారం మీదే వారు ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తమకు కలిసొచ్చే పరిస్థితుల కన్నా బెడిసికొట్టే సందర్భాలే ఎక్కువని తెలంగాణ, ఏపీ ఎన్నికలు నిరూపించాయి.!

పార్టీ టిక్కెట్లివ్వటం నుంచి ప్రచారాంశాలు, ప్రాధాన్యతలు, పదవులు, బాధ్యతల కేటాయింపు వరకు అన్నీ వ్యూహకర్తలు–సంస్థలు సర్వే జరిపి ఇచ్చే సమాచారం ఆధారంగా చేస్తున్నారు. ఒకోసారి సర్వే బూచి చూపి నాయకులతో తమ ఇష్టాయిష్టాలను అమలు చేయిస్తుంటారు. ఇక, పార్టీ గెలిస్తే తమవల్లే అంటారు...ఓడితే మాత్రం బాధ్యత వహించవు. 2019లో వైసీపీ 151 స్థానాలు గెలిస్తే, అది తమ క్రెడిట్‌గా చెప్పుకున్న ఐప్యాక్ ..2024లో అదే పార్టీ, 11 స్థానాలకు పడిపోయినపుడు ఓటమికి కూడా సమాన బాధ్యత వహించాలి కదా! కర్నాటకలో, తెలంగాణలో ఆనాడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు వాతావరణం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాయి. కానీ, అదంతా తాము




నమ్ముకున్న వ్యూహకర్త గొప్పతనమనుకొని పార్టీ వ్యవస్థ మొత్తాన్ని ఆయన చెప్పుచేతల్లో పెట్టింది. ఫలితం..హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర పరాజ యం. కాబట్టి ప్రజాదరణ ఉండాలే తప్ప వ్యూహం పన్ని, ప్రభుత్వాధికారుల్ని బదిలీ చేసినట్టు అభ్యర్థులను అటు ఇటు మారిస్తే గెలవరు. రెండు వేల సంవత్సర మొదటి దశకం నుంచి ఈ అవలక్షణాలు మొదలయ్యాయి. పార్టీ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల– వృత్తుల నాయకుల మాటల్ని రాజకీయ పార్టీలు పరిగణనలోకి తీసుకోవడం లేదు, నేతలకు జనంతో సంపర్కం పోయింది. నెహ్రూ, ఇందిర, వాజ్‌పేయ్ వంటి కేంద్ర నాయకులతో పాటు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ వంటి రాష్ట్ర నాయకులు వివిధ పద్ధతుల్లో జనంతో కలిసిపోయారు. ప్రజల మనోగతంపై పార్టీల స్థాయిలో మథనం జరిగేది. జనాభిప్రాయం తెలుసుకొని, అవసరాలు తీరుస్తూ వారి విశ్వాసం పొందడం ద్వారా గెలవాలనే తలంపే క్రమంగా మరుగునపడుతోంది.

పార్టీలు నియమించుకునే వ్యూహకర్తలు –సంస్థల్లోని అత్యధికులు మేనేజ్‌మెంట్ కోర్సులు చేసినవారు. కనీసం గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియను కూడా సమీపంగా చూసి ఉండరు. ప్రజల్ని కేవలం ఓటర్లుగా, ఇంకా చెప్పాలంటే మార్కెట్‌గా చూసే వారి కంటికి రాజకీయ పార్టీ ఒక కమోడిటీగా మారింది. దానిని ఎలాగైనా కొనిపించటమే వారి పని! ఇక్కడ కొనపించటమంటే జనం తో ఓట్లేయించటం. ఈ పొలిటికల్ మార్కెటింగ్ ఎవరు బాగా చేస్తే వారే ఎన్నికల మార్కెట్లో నిలబడతారు. అందుకే, వారి నైపుణ్యాల అమ్ములపొది నుంచి స్కీంలు, రిబేట్లు, డిస్కౌంట్లు, ఆఫర్లు వచ్చాయి. నవరత్నాలయినా, గ్యారెంటీలయినా..వీటి మూలాలు ఈ వ్యూహకర్తల వ్యాపారపు మెదళ్ల నుంచి పుట్టినవే. ఇండియా షైనింగ్, నుంచి బై బై బాబు వరకు, ఇంటికో ఉద్యోగం నుంచి ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని వరకు, సబ్ కే సాత్ సబ్ కా వికాస్ నుంచి బాటింగేతో కాటింగే వరకు ప్రాసలతో కూడిన నినాదాల జోరంతా వ్యూహకర్తల చలువే! నినాదాలతో ప్రజల్ని అమాయ కులను చేసి తమ వైపుకు లాక్కోవాలనుకోవటానికి బదులు.. జనం అసలు ఏం కోరుకుంటున్నారో గ్రహించి, అవి తమ విధానాలుగా ప్రకటించే చొరవ రాజకీయ పార్టీల్లో ఉండాలి. కానీ దురదృష్ట వశత్తు ఇప్పుడు వాటిలో అది తగ్గుతోంది. రాజకీయం వ్యాపారం కాదు, సేవ అనే స్పృహ లోపిస్తోం ది. వ్యూహకర్తల ఎత్తులు–జిత్తుల కన్నా ప్రజల మనోభావాలే తమ రాజకీయ మనుగడను శాసిస్తాయ నే వాస్తవాన్ని పార్టీలు మరచిపోతున్నాయి. కార్యకర్తల్ని లక్ష్యపెట్టడం లేదు.

రాజకీయ పార్టీలు ఒకప్పుడు సిద్ధాంతరీత్యా బలంగా ఉండేవి. విధానాలపై చర్చ, మేధో మథనానికి భేటీలు జరిగేవి. విధానపత్రాలు వెలువరించేది. ఎప్పటికప్పుడు శిక్షణా శిబిరాలుండేవి. 1995లో అధికార మార్పిడి తర్వాత సిఎం అయిన చంద్రబాబు, అటు ప్రజాక్షేత్రంలో నిరంతర కార్యక్రమాల్లో, ఇటు పార్టీ కార్యాలయంలో రోజూ సగటున రెండు, మూడు గంటలు గడిపేవారు. అధికారంలో ఉన్నా, దాదాపు అన్ని ప్రధాన పార్టీలకూ కార్యక్రమాలుండేవి. అట్టడుగు స్థాయి సమావేశాలు, ఇంటింటికీ వెళ్లటం, ప్రతి మనిషినీ కలవడం వంటివి తరచూ జరిగేది. వీటన్నిటి ద్వారా ప్రజలతో రాజకీయ నాయకులకు ప్రత్యక్ష బంధం ఏర్పడేది. అది వారి ఆలోచనా విధానాన్ని, పాలనా పద్ధతుల్ని ప్రభావితం చేసేది. ఇప్పుడేమీ జరగట్లేదు, జరిగినా తూతూ మంత్రంగానే! కాలేజీలు, యూనివర్సిటీల్లో 'విద్యార్థి రాజకీయాల' ద్వారా యువతరం రాజకీయాల్లోకి వచ్చే మార్గమొకటి ఉండేది. అక్కడ్నుంచి యువనాయకుల్ని పార్టీలు ఎంపిక చేసుకునే 'క్యాంపస్ సెలక్షన్' పక్రియ అమలయ్యేది. ఫలితంగా ప్రజలనాడి ప్రాధాన్యత తెలిసిన యువతరం రాజకీయాల్లో క్రమంగా ఎదిగేది. పార్టీల్లో ప్రతి ఎన్నిక తర్వాత గెలుపోటముల్ని అధ్యయనం చేసే సమీక్షలుండేవి. చంద్రబాబు 27కు పరిమితమైనప్పుడు గానీ, జగన్మోహన్ రెడ్డి 11కు దిగజారినప్పుడు గానీ, కెసిఆర్ ఆరుమాసాల్లో రెండు ఎన్నికల్లో ఘోరంగా ఓడినపుడు గానీ నిజాయితీ సమీక్షలే జరుగలేదు. ఇక తప్పొప్పులు ఎలా తెలుస్తాయి? పార్టీల బలహీనతలు తెలుసు కాబట్టే వ్యూహ సంస్థలు, వ్యూహకర్తలు వారిని తమ బుట్టలో వేసుకుంటున్నారు. వారి బంధం కొనసాగుతూనే ఉంటుంది!

# ఇలాంటి సినిమాలు మానసిక ఆరోగ్యానికి హానికరం!

ఎంటర్‌టెయిన్‌మెంట్ మీడియం లో ప్రధానమైనది సినిమా. వీటి ప్రభావం సమాజంపై ఎక్కువగా పడుతుంది. ఒకప్పుడు ఇంటిల్లిపాదినీ ఆకట్టుకునే సినిమాలు వచ్చేవి. కానీ ఇప్పుడు అలాంటి ఫ్యామిలీ సినిమాలు ఏడాదికి ఎన్ని వస్తున్నాయి. ఇప్పుడు సినిమాల్లో కథలు ఎలా ఉంటున్నాయి? ఆ మధ్య వచ్చిన బిజినెస్ మ్యాన్ అనే సినిమాలో హీరో మాఫియాను ఓ వ్యాపారంలా మార్చి దేశ రాజకీయాలనే మార్చాలని చూస్తాడు. ఇందుకు గూండాయిజాన్ని వైట్ కాలర్ జాబ్‌లా కలరింగ్ ఇస్తాడు. ఇక సలార్ అనే సినిమాలో హీరో ముద్ర ఉన్న లారీలను ఆపేందుకు కస్టమ్స్ ఆఫీసర్లు, పోలీసులు వణికిపోతారు. కేజీఎఫ్‌లో హీరో కేంద్రప్రభుత్వాన్నే గడగడలాడిస్తాడు. నేరం చేయడం లోనూ స్టైల్ ఉంటుందని యువతలో క్రేజ్ నింపుతాడు. పుష్ప సినిమాల్లో ఎర్రచందనం ఎలా స్మగ్లింగ్ చేయాలో కొత్త వాళ్లకు క్లాసులు చెప్పినట్టుగానే ఉంటుంది. కొత్తగా వస్తున్న డ్రింకర్ సాయి అనే సినిమా ట్యాగ్ లైన్.. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్. ఇందులో బూతులు మాట్లాడటం.. ఎప్పుడూ తాగుతూ ఉండటం.. అమ్మాయిల వెంటపడటమే యువకుల లక్షణం అన్నట్టుగా చూపించారు. అంతి మంగా అన్ని సినిమాల్లోనూ కష్టపడకుండానే డబ్బు గుట్టలుగా వచ్చి మీద పడిపోవాలి..

హీరో అనుకున్న అమ్మాయి అతడికి దక్కాలి. అందుకు ఏం చేయడానికైనా వెనుకాడొద్దు అన్న ఒకే ఒక సిద్ధాంతం కనిపిస్తుంది. మరి ఇలాంటి సినిమాల వల్ల సమాజానికి ఏం ఉపయోగం..? సినిమా లతో సమాజంలో పాజిటివిటీని పెంచకపోయినా ఫర్వాలేదు కానీ, నెగిటివిటీని పెంచుతుం డటమే ప్రస్తుతం వచ్చిన సమస్య.పన్నులు పెంచితే తప్పేమి..? సినిమా అంటే వ్యాపారం అవును.. అది ఎవరూ కాదనలేని సత్యం. సినిమాలు తీసేందుకు కోట్లలో ఖర్చు అవుతుంది. దానిని రాబట్టుకు నేందుకు ఎన్నోరకాల మ్యాజిక్కులు చేయాల్సి ఉంటుంది. అందుకని నరుక్కోవడాలు.. చంపుకోవ డాలతో హింసను మాత్రమే హైలైట్ చేయడం వల్ల సమాజానికి జరుగుతున్న నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? కొంతమంది సినిమా పెద్దలు, ముఖ్యంగా మూవీ ఫిలాసఫర్ రామ్ గోపాల్ వర్మ అనేక మాధ్యమాల్లో మాట్లాడుతూ 'సినిమా నచ్చితే చూడండి.. లేకపోతే మానేయండి.

అంతేకానీ, ఇలా తీయవద్దు.. అలా తీయవద్దు. అని చెప్పే అధికారం ఎవరికీ లేదు. సినిమా అనేది నిర్మాత, దర్శకుడు తయారుచేసిన ప్రొడక్టు. దాని ధర నిర్ణయించే అధికారం వారికే ఉంటుంది తప్ప మరెవరికీ ఉండదు. అందుకే సినిమా టికెట్ ధర రూ.10వేలు పెట్టినా నష్టం లేదు. ఇష్టమున్న వాళ్లే చూస్తారు.' అని కూడా సెలవిచ్చారు. నిజమే ఆ ఆర్గ్యుమెంట్‌లో వాస్తవం ఉన్నది. మరి సమాజానికి నష్టం కలిగిస్తున్న అనేక వస్తువులపై ప్రభుత్వాలు భారీగా పన్నులు విధి స్తాయి. మరి వయలెన్స్ కంటెంట్ ఉన్న సినిమాలకు ఎందుకు రెండింతలు, మూడింతల పన్ను విధించవద్దు అప్పుడు ఆ పన్ను కట్టేందుకు సిద్ధమైనవాళ్లే వయలెన్స్ సినిమాలు తీస్తారు. చెడు విషయంలోనూ మానవీయ కోణమేనా? నిజానికి ప్రభుత్వాలు..




సినిమాలను కేవలం వందల కోట్లతో నిర్మించారు అన్న కోణంలోనో.. లేక ఆ పరిశ్రమలో వేలమంది పనిచేస్తున్నారు అన్న మానవీయ కోణంలోనో చూస్తుంటాయి. కానీ, సిగరెట్లు, మద్యం మనుషుల ప్రాణాలు తీస్తాయి కదా.. వాటిపై ఎక్కువగా భారీగా పన్నులు వేసినట్టే వయలెన్స్ సినిమాలకు కూడా దాన్ని వర్తింపజేయాలి. సినిమాలో ఉన్న స్టాండర్డ్స్ ఆధారంగా సెన్సార్ బోర్డు వాళ్లు సర్టిఫికెట్ ఇచ్చినట్టుగానే ప్రభుత్వం కూడా వయలెన్స్ ఆధారంగా పన్ను శ్లాబులు అమలు చేయాలి. అలా చేయడం వల్ల సినీ పరిశ్రమ మూసివేయాల్సి వస్తుందని వాదనలు వస్తే.. సిగరెట్, మద్యం తయారీ పరిశ్రమలపై సైతం ఆంక్షలు తొలగించాలి. ఎందుకంటే ఆ పరిశ్రమల్లోనూ వేల మంది కార్మి కులు పనిచేస్తుంటారని మరిచిపోవద్దు. సినిమాల ప్రభావంతో నేరాలు పెరగడం.. గ్యాంగ్‌స్టర్ అనిపించుకు నేందుకు యువకులు బహిరంగంగా హత్యలు చేయడం.. మారణాయుధాలతో వీడియోలు పోస్టు చేస్తున్న ఘటనలు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి.నేరాన్ని ప్రోత్సహించినా.. నేరమే!భారత రాజ్యాంగం ప్రకారం, నేరం చేయడమే కాదు..

నేరాన్ని ప్రోత్సహించినా నేరంగానే పరిగణిస్తారు. ఆ కోణంలో చూస్తే సినిమాల్లో నేరాలు చేయడాన్ని హీరోయిజంగా చూపించడం ముమ్మా టికీ తప్పే. అలాంటి సినిమాలపై నిషేధం విధించడం చట్టపరిధిలో లేకపోతే.. కనీసం అధిక పన్నులు విధించడం ద్వారా సమాజానికి కొంతైనా మేలు చేయవచ్చు. సిగరెట్, మద్యం ధరలు భారీగా పెంచడం వల్ల కనీసం కొంతమందైనా వాటికి దూరంగా ఉంటారు. అలాగే పన్ను భయంతో సినిమాల్లో కనీసం హింస కంటెంట్ తగ్గించే అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో పాజిటివిటీ పెంచే సినిమాలకు అనేక రిబేట్లు ఇవ్వాలి. దీనివల్ల నిర్మాతల ఆలోచనా ధోరణిలోనూ మార్పు వచ్చే అవకాశం ఉన్నది.సినిమాల్లో నెగిటివిటీని తగ్గించాల్సిందే!నిజానికి ఎన్నో సినిమాలు ఫీల్ గుడ్ ఆంబియెన్స్‌తో ఉంటాయి. వాటిని చూసి సినిమా థియేటర్ నుండి బయటికి వచ్చినా మనస్సు ఆహ్లాదంగా ఉంటుంది. అయితే, మానసిక పరిశోధనల ప్రకారం మానవులు తాము చేయలేని అతీంద్రియ చర్యలను సినిమాల్లో చూసి మానసికంగా సంతోషపడతాడు.

అందుకే ఫాంటసీ, సాధ్యం కాన్ని÷టింగ్ సీక్వెన్స్‌లకు ఎప్పుడూ ప్రేక్షకాదరణ ఉంటుంది. అయితే, సినిమాల్లో చూపించే ఘటనలు నిజజీవితంలోనూ చేయాలి అనిపించేంత ఇంపాక్ట్ క్రియేట్ చేయడం వల్ల యువత నేరాల బాట పట్టే అవకాశం ఉన్నది. సినిమాల ప్రభావంతో రియాలిటీకి, ఫాంటసీకి మధ్య ఉన్న తారతమ్యాన్ని యువత గుర్తించలేక పోతున్నది. కొన్ని సినిమాల్లో హీరో చేసే వయలెన్స్‌కి హీరోయిన్ పడిపోవడం చూపిస్తుంటారు.

దాన్ని కొందరు మానసిక పరిపక్వత యువకులు కాపీ కొడుతూ అమ్మాయిల భద్రతకు ప్రశ్నార్థకంగా మారుతున్నా రు. ఇలా ఎన్నో అంశాల్లో సినిమాలు యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సిగరెట్, మద్యం మనిషి ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో సినిమాల్లో హింస, నెగిటివిటీ మానసిక ఆరోగ్యానికి అంతే ప్రమాదకరం. ప్రభుత్వం దీనిమీద దృష్టిపెట్టాలి.

# పని ఒత్తిడి మహమ్మారి

ఢిల్లీలోని బొటిక్ సేవల స్టార్టప్ కంపెనీ 'యెస్ మేడమ్' పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నది. పని ఒత్తిడికి గురవుతున్నట్టు అభ్యర్థించిన కొందరు ఉద్యోగులను తొలగించినట్టు వార్తలు వ్యాపించాయి. దీంతో ఆ వివాదం ముదిరిందని గమనించిన సదరు కంపెనీ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. 'ఎవరినీ తొలగించలేదని, కొంతకాలం పాటు విరామం మాత్రమే' అని వివరణ ఇచ్చింది. దీంతో, ప్రైవేటు ఉద్యోగుల పని పరిస్థితులు ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. నేడు పని ఒత్తిడి అనే సమస్య ప్రపంచవ్యాప్త మహమ్మారిలా




మారిపోయింది. ఉద్యోగులు ఎదుర్కొనే శారీరక, మానసిక సమస్యలకు పని ఒత్తిడే కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'నిరంతరం అందుబాటులో ఉండటం' అనే సూత్రం ఈ రోజుల్లో తప్పనిస రైంది.

ఒక సర్వే ప్రకారం ప్రతి పది మందిలో తొమ్మండుగురికి పనిగంటల వెలుపల ఆఫీసు ఫోన్లు వస్తున్నాయి. ఆ కాల్స్ ఎత్తకపోతే ప్రమోషన్లు నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురైనట్టు 79 శాతం మంది చెప్పారు. దీని పర్యవసానంగా వ్యకిగతమనేది కుంచించుకుపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు పని ఒత్తిడి వల్ల చతికిలపడుతుంటే ఆసియాలో మాత్రం వారి సంఖ్య ప్రతి ముగ్గురిలో ఒకరుగా ఉండటం బాధాకరం. పని చేసే వయసులో ఉన్న 15 శాతం మంది వయోజనులు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలియజేసింది.

ఉద్యోగుల్లో మానసిక సమస్యల వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా 1200 కోట్ల పనిదినాలు వ్యర్థమవుతున్నాయి. తద్వారా రూ.80 లక్షల కోట్ల పైచిలుకు నష్టం వాటిల్లుతున్నది. ఆర్థిక సరళీకరణల అనంతర కాలంలో హక్కులు, యూనియన్లు బలహీనపడిపోవడం ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణం. ఉద్యోగ భద్రత అనేది ఉల్లిపొరలా పలుచనైంది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగ భారం ఉసురు తీస్తున్నది. లక్ష్యాలు అందుకోవడం కోసం తీసే పరుగుల్లో అలసిసొలసి అసువులు బాసేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. బహుళజాతి దిగ్గజ సంస్థ 'ఎర్నెస్ట్ అండ్ యంగ్'లో పనిచేస్తున్న 26 ఏండ్ల యువతి పని ఒత్తిడి కారణంగా ఇటీవల మరణించిందన్న వార్త సంచలనమైంది. నిజానికి ఈ తరహా మరణాలు లెక్కల్లోకి ఎక్కవన్నది తెలిసిందే. ఓ వైపు ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడంపై ఆరోగ్య, సామాజికరంగ నిపుణులు బుర్రలు బద్దలు కొట్టుకుంటుంటే ఇన్ఫోసిస్ నారాయణమూర్తి మాత్రం పనిగంటలు పెంచాలని బాంబు పేలుస్తున్నారు. వారానికి 48 గంటల పని సమయంతోనే తిప్పలు పడుతుంటే ఆయ న ఏకంగా 70 గంటలకు పెంచాలని సూచించడం విడ్డూరం. ఈ ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనల మాట అలా ఉంచితే తక్షణం కావాల్సింది ఉద్యోగుల సంక్షేమం. ఉద్యోగం చేయడానికి బతుకుతున్నామో లేక బతికేందుకు ఉద్యోగం చేస్తున్నామో తెలియని విషమ వలయంలో వారు ఊగిసలాడుతున్నారు. వీలైనంత త్వరలో పని పరిస్థితులు చక్కదిద్ది బతుకుపై భరోసా కల్పించాల్సిన అవసరం ఉన్నది. ప్రాజెక్టులు, కాంట్రాక్టుల విషయంలోనే కాదు, ఉద్యోగుల సంక్షేమం విషయంలోనూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం అభిలషణీయమే.

# ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### 12 మంది మావోయిస్టులు మృతి

**బస్తర్, డిసెంబర్ 12 (వెలుతురు):** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు



చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతేవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక–ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

# సోరస్, అదానీ అంశాలపై పార్లమెంట్‌లో గందరగోళం

లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ





అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశికాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఒంటి గంట, ఆ తర్వాత రెండు గంటల వరకు సభను వాయిదావేశారు.

# సాంకేతిక అభివృద్ధి - సైబర్ క్రైమ్స్

సాంకేతికంగా అభివృద్ధి చెందే కొద్దీ అదే స్థాయిలో సవాళు కూడా ఎదురవుతాయి. రోజు రోజుకు పురోగమిస్తున్న డిజిటల్ టెక్నాలజీ ఇందుకు తాజా ఉదాహరణ. మనం డిజిటల్ పథంలో పురోగమి స్తున్న కొద్దీ సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోతున్నాయి. వివిధ రంగాల సంస్థలపై మాల్‌వేర్‌లతో దాడిచేస్తున్న చీకటి మూకలు ప్రగతికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ మేరకు ఇండియా సైబర్ థ్రెట్ నివేదిక తాజాగా ఆశ్చర్యపోయే విష యాలు వెల్లడించింది. దాని ప్రకారం గడిచిన ఏడాది కాలంలో భారత్‌లో దాదాపు 37 కోట్ల మాల్‌వేర్ దాడులు జరిగాయి. కృత్రిమ మేధ సపోర్టుతో రోజు రోజుకు ఇలాంటివి పెరిగి వ్యక్తిగత ప్రైవసీ ప్రమాదంలో పడుతుందను నిపుణుల విశ్లేషణలు కలవరపరుస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ మాల్‌వేర్ల తాకిడితో ఎక్కువగా సతమతమ వుతున్నాయి. గత పరిశీలనల ప్రకారం దేశీయ కంపెనీలు వారానికి మూడు వేలకు పైగా సైబర్ దాడులు ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు! ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోకి చొరబడుతున్న నేరగాళ్లు కీలక సమా చారాన్ని కాజేసి అంగడి సరకుగా మార్చేస్తున్నారు. కంప్యూ టర్లను స్తంభింపజేసి భారీగా డబ్బు గుంజుతున్నారు. వ్యక్తులనూ లక్ష్యా లుగా చేసుకుంటున్న సైబర్ బందిపోట్లు నిలువు దోపిడీలకు పాల్పడుతున్నారు! సైబర్ నేరగాళ్ల విజృంభణతో ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే భారత్ రూ.11,300 కోట్లు కోల్పోయింది. వెలుగు లోకి రాని ఘటనలనూ కలిపి లెక్కిస్తే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. దోచేసిన సొమ్మును కేటుగాళ్లు క్రిప్టోలుగా మార్చి దేశం దాటిస్తున్నారు. స్టాక్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరిట అమాయ కులను వారు తేలిగ్గా ఏమారుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విదేశీ మారక వర్తకం పేరిట ఒక వైద్యుణ్ని మోసగించి రూ.11 కోట్లు కొల్లగొట్టారు.

ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరిట అధికమవుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ప్రమేయం ఉందంటూ భాగ్యనగరంలో ఒక కుటుంబాన్ని బెదిరించిన సైబరాసురులు రూ.5.66 కోట్లు దోచేశారు. డిజిటల్ దొంగల చేతివాటానికి రాబోయే ఏడాదిలో భారతీయులు రూ.1.2 లక్షల కోట్లకు పైగా కోల్పోయే ప్రమాదముందని సైబర్ నేరాల సమన్వయ కేంద్రం అంచనా వేస్తోంది. 2033 నాటికి ఇండియా ఏటా లక్ష కోట్ల వరకు సైబర్ దాడుల పాలబడుతుందని, 2047 నాటికి అవి అంతకు 17 రెట్లకు ఎగబాకవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అడ్డుకోవడంలో అలసత్వం వహిస్తే–డిజిటల్ ఇండియాకు అది శరాఘాతమవుతుంది! ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో దాడి చేస్తున్న సైబర్ నేరగాళ్లను నిరోధించేందుకు దేశీయంగా నాలుగు శాతం కంపెనీలే సన్నద్ధంగా ఉంటున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. అక్రమార్కులకు ఇదే అయాచిత వరమవు తోంది. వారివల్ల ముంచుకొస్తున్న ముప్పును అరికట్టాలంటే సంస్థలన్నీ సమర్థ సైబర్ భద్రతా వ్యవస్థలను



ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇండియాలో సరిపడినంతగా సైబర్ సెక్యూరిటీ నిపుణులు లేకపోవడంతో సమస్య మరింతగా విష మిస్తోంది. దీన్ని గుర్తించిన కేంద్రం వచ్చే అయిదేళ్లలో అయిదు వేల మంది సైబర్ కమాండోలను సిద్ధం చేయాలని సంకల్పిం చింది. దాంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడమూ ప్రభుత్వాల బాధ్యత. ఎక్కడో నక్కి పంజా విసిరే సైబరాసురులు పోలీసులకు ఒక పట్టాన దొరక ట్లేదు. ఒకవేళ పట్టుబడినా బెయిల్ రాగానే మాయమవు తున్నారు. మళ్లీ యథేచ్ఛగా పాత దందాలను కొనసాగిస్తున్నారు. సత్వర విచారణలతో నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితేనే జనం సొమ్ముకు రక్షణ లభిస్తుంది.



## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి 18 కలశముల మహా పడిపూజ...

### పూజలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 వెలుతురు:
నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరిగిన 18 కలశాల మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో మన్యశ్రీ అరుణ్ గురు స్వామి కరకమలములచే నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18 కళశాల మహా పడిపూజ మహోత్సవంలో కాకర్ల వీరన్న చౌదరి స్వామి ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి సూర్యస్తమాన (సాయంత్రం) పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు స్వామికి వీరన్న చౌదరి స్వామి ఘన స్వాగతం పలికి పూజ అనంతరం సన్మానించారు. కోదాడ భాస్కర్ స్వామి భజనతో ఆ ప్రాంత ప్రజలు అంత స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణలో మునిగిపోయారు.

## ఎల్లమ్మ బండ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నప్రసాద కార్యక్రమం...

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 వెలుతురు:
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం సందర్భంగా కార్పొరేటర్ హారతి పూజా కార్యక్రమంలో



పాల్గొన్నారు. అనంతరం అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్, కాంగ్రెస్ శ్రేణులు

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 వెలుతురు:
కూకట్ పల్లి నియోజకవర్గంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత ఆలయాన్ని సందర్శించిన కూకట్ పల్లి




నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి. బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్పల్లి యాదవ సంఘం ప్రెసిడెంట్ బత్తుల మల్లేష్ యాదవ్, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, నాయకులు మహేందర్ యాదవ్, రాజు యాదవ్, నర్సింహా యాదవ్, పాండు యాదవ్, ప్రవీణ్ యాదవ్, దుర్గయ్య యాదవ్, నవీన్ యాదవ్, బాలేష్ యాదవ్ ,శేఖర్ యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిరావు మృతి పార్టీకి తీరని లోటు

### - తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్
### - ఘన నివాళి అర్పించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు...

వెలుతురు, కాచిగూడ :
తెలుగుదేశం పార్టీ సీనియర్ నా యకుడు, రాష్ట్ర నాయకుడు యా దగిరిరావు మృతి పార్టీకి తీరని లోటు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. మంగళ వారం యాదగిరిరావు అనారోగ్యంతో మృతి చెందారు.



ఈ విషయం తెలుసుకున్న దశరథ్ స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటికి వెల్లి యా దగిరిరావు పార్థివ దేహంపై పుష్ప గుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాద గిరిరావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ముషీరా బాద్ నియోజకవర్గంలో పార్టీ బ లోపేతం కోసం ఒక సైనికుడిగా పని చేశారని గుర్తు చేశారు. పార్టీలో వివి ధ బాధ్యతలు నిర్వర్తించిన యాద గిరిరావు తన జీవితం మొత్తాన్ని పార్టీకే అంకితం చేశారని కొనియా డారు. ఆయన మరణం చాలా బా ధాకరమని కన్నీటి పర్యంతమ య్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెర్మే ట మల్లేష్, భవాని శ్రీనివాస్, రాం చందర్, ఇ.సత్యనా రాయణ, బానుప్రకాష్, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైన్ లీకేజీల సమస్యలు పరిష్కరించాలి

### - బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 వెలుతురు:
ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ఆయా కాలనీలలో ఏర్పడిన మంచి నీటి పైపులైన్ లీకేజీల సమస్యలను పరిష్కరించాలని బిజెపి డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు లతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ జలమండలి డి.జిఎం నాగ ప్రియకి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఈస్ట్ సాయి నగర్, వెస్ట్ సాయి నగర్, ఫేజ్ టు, ఎల్లమ్మబండ, పిజేఆర్ నగర్ కాలనీ, మహంకాళి నగర్ కాలనీలలో మంచినీటి పైపులైన్ లీకేజీ కావడంతో మురుగునీరు చేరి మంచినీళ్లు కలుషితమవు తున్నాయి అన్నారు.

ఈ కలుషితమైన నీటిని తాగి ప్రజలు అనారోగ్యాలకు గురవు తున్నారన్నారు. ఈ సమస్యలు నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడం లేదు అన్నారు. ఈ నేపథ్యంలో డీ.జీఎంని కలిసి నీటి సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన డీ.జీఎం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారని పేర్కొన్నారు. మంచినీటి ఎద్దడి లేకుండా అందరికీ సమృద్ధిగా అందేలా చూడాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా మంచి



నీటిని వృధా చేయకుండా ఆన్ ఆఫ్ వాల్స్ ఏర్పాటు చేసుకొని రోడ్ల మీదకి రాకుండా చూసుకోవాలని అన్నారు. నీళ్లను కాపాడు కోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా నాయకులు ఎత్తరి రమేష్, బిజెపి నాయకులు సురేష్, అమర్నాథ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారు లుగా మీపై, కార్పొరేటర్ గా తనపై ఉంది :
### - రివ్యూ మీటింగ్‌లో బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ వెంకట రెడ్డి

వెలుతురు కాచిగూడ :
బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరే టర్ పద్మ వెంకటరెడ్డి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురు వారం డివిజన్ పరిధిలోని శారదన గర్ కమ్యూనిటీ హాల్ లో అన్ని శాఖల అధికారుల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు డివిజ న్ లో ఉన్న పలు స మస్యలపై కార్పొరేటర్ ఆరా తీశా రు. అనంతరం కార్పొరేటర్ పద్మ మాట్లాడుతూ. డివిజన్ లో ప్రతి విభాగంలో సమస్యలే ఉన్నా యని, ఏ శాఖ కూడా సరిగ్గా పనులు చే యాడం లేదు, ఇందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా రని పేర్కొన్నారు. స్ట్రీట్ లైట్స్ సమ స్య, ఎల క్ట్రికల్ సమస్య, శానిటేషన్ స మస్య, పొల్యూషన్ వాటర్ సమ స్య, ఇలా చెప్పుకుంటే పోతే అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఓయూ పరిధిలోని మో హిని చెరువు నుంచి దోమలు,



పా ములు, మురుగు వాసనలపై మ ల్లికార్జుననగర్ బస్తివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొ న్నారు. వాటన్నిటిని సంబంధిత సిబ్బందికి కాలనీల వారీగా తెలి యజేసి వాటిని వీలైనంత త్వరగా పరిష్కారిం చాలాని లేనిచో, శాఖప రమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులుగా మీపై, కార్పొరేటర్ గా తనపై ఉన్నా యన్నారు. పని చేయాలని లేని పరిస్థితుల్లో అధి కారులపై తప్పక చర్య లుంటాయని ఘాటుగా చెప్పారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమ లత, వాటర్ వర్క్స్ డి ఈ విష్ణువర్ధ న్ రావు, ఏ ఈ మహ మ్మద్ మజీ ద్, వర్క్ ఇ న్స్పెక్టర్ బాలకృష్ణ, జి హెచ్ఎంసి డిఈ ప్రశాంతి, ఏఈ మ నీషా, వర్క్ ఇ న్స్పెక్టర్ రవి నాయ క్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్, గోవిందా అ ర్జున్ తదితరులు పా ల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌లకు రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి : ఐలాపురం రాజశేఖర్

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 వెలుతురు:
అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ లకు రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. కూకట్ పల్లి నియోజవర్గం బాలానగర్, కూకట్‌పల్లి మండల నుండి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ (ఇందిరాపార్క్) కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు లోని హస్మాత్ పేట, ఎర్రగడ్డ, మూసాపేట, పర్వతినగర్, హైదరాబాద్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌లు ఇందిరాపార్క్‌కి ధర్నాకు తరలి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, యూనియన్ నాయకురాలు వసంత లక్ష్మి లు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు టీచర్స్ కీ 18000, హెల్పర్స్‌లకు 12000 వెంటనే జీతం ఇవ్వాలని,11నెలల పెడింగ్ అద్దెల కిరాయిలు, కూరగాయల బిల్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారుల వేదింపులు రోజు రోజు ఎక్కువ అవుతున్నాయి అని మానసిక ఒత్తిడితో ఇప్పటికే ఒక్కరు చనిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ల



సమస్యలను పరిష్కరించాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడి ఇస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసంత లక్ష్మి, సారిక, శ్వేతా, రజిత, హేమాల, రమ, ఉమ, సంగీత, శశికళ, శారదా, పద్మ, షాలిని, కృప రాణి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని దూషించిన మహిళపై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు శివ చౌదరి...

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 వెలుతురు:
కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి పరిధిలోని ఫుట్ పాత్ లపై, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా పర్మినెంట్ షేడ్స్ నిర్మించడంతో మంగళవారం జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు ఆధ్వర్యంలో ఆక్రమణలను తొలగించిన నేపథ్యంలో ఓ మహిళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారి సతీమణి గీత, ఆయన కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి తీవ్రంగా ఖండిస్తూ బుధవారం సదరు మహిళలపై కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ ఆక్రమణల కూల్చివేత నేపథ్యంలో షెడ్ నిర్మించిన మహిళ ముఖ్యమంత్రి, వారి కుటుంబ



సభ్యుల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని దూషించడం వ్యక్తిగత విమర్శలతో గౌరవం తగ్గించే విధంగా మాట్లాడడం తగదని హెచ్చరించారు. అధికారులు అక్రమ నిర్మాణాలు తొలగించింది ప్రజా సంక్షేమం, ప్రజా వినియోగం మాత్రమేనని దీనిలో అధికారులు వారి అధికారంలో భాగంగానే తొలగించారు గాని ప్రభుత్వానికి ఏ దురుద్దేశం లేదని అది ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. ఈ మహిళ వ్యాఖ్యల వెనుక ఇతర రాజకీయ పార్టీ నాయకుల హస్తం ఉన్నట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో తప్పుడు ప్రచారాలు చేసిన, పెయిడ్ ఆర్టిస్టులు ద్వారా ఇలాంటి వీడియోలు తీసి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి గౌరవాన్ని తగ్గించాలని చూసినా ఉపేక్షించేది లేదని ఖబర్దార్ అంటూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## అయ్యప్పస్వామి పడి పూజలో పాల్గొన్న సీనియర్ నాయకులు జిల్లా గణేశ్ నేత

కూకట్‌పల్లి డిసెంబర్ 12 వెలుతురు:
శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ఆటో స్టాండ్ 40 ఫీట్ రోడ్డులో గల వెంకటరమణ గురుస్వామి ఏర్పాటు చేసిన 18 కలశముల మహా పడిపూజ గురువారం తన ఇంటి వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెంకట రమణ గురుస్వామి ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు జిల్లా గణేష్ నేత తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








# ఇథనాల్ పరిశ్రమ అనుమతిని రద్దు చేయాలి

### NMK ఇథనాల్ కంపెనీ వ్యతిరేఖ పోరాట కమిటీ

**వెలుతురు, న్యూ సూర్యాపేట డిసెంబర్ 12:**
మోతే మండలంలోని రాయిపాడు గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ పరిశ్రమ వలన రైతులకు, ప్రజలకు జరిగే దుష్ఫలితాలపై సూర్యాపేట జిల్లా కేంద్రాల్లోని గౌతమి డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి రవి మాట్లాడుతూ భారతదేశంలో నూతన పారిశ్రామిక విధానం అమలులోనికి వచ్చిన తర్వాత రసాయనిక పరిశ్రమలు గ్రామాలలోకి ప్రవేశించాయి.

ఆహార ధాన్యాలకు సంబంధించినవి పరిశ్రమలకు బదులు నేడు ప్రజలు తినే తిండితో తయారయ్యే ఇథనాల్ లాంటి పరిశ్రమలతో ఆహార కొరత ఏర్పడుతుంది. మూడు పంటలు పండే పచ్చటి పొలాల మధ్య రాయిపాడు లాంటి ఊర్లో కంపెనీ నిర్మించడం పల్లె వాతావరణన్ని కలుషితం చేస్తుంది. గాలి, నీరు కలుషితమై ప్రజల ప్రాణాలు తీస్తున్నది. పొలాలకు వాడే నీటిని 1 లీటర్ ఇథనాల్ తయారు చేయడానికి ఐదు, ఆరు లీటర్ల నీటిని వాడుతున్నారు. పంటలకు నీరు అందదు.

భూగర్భ జలం కలుషితం అవుతున్నది. ప్రజల అభిప్రాయంతో సంబంధం లేకుండా నిర్మించే పరిశ్రమలను తక్షణమే రద్దు చేయాలి. అలానే రాయిపాడులో నిర్మించే కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 16 సంఘాల ఆధ్వర్యంలో ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ వ్యతిరేఖ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ సదస్సుకి సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అధ్యక్షత నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చిత్తనూరు ఇథనాల్ వ్యతిరేఖ పోరాట కమిటీ కన్వినర్ బండారి లక్ష్మయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సిపిఐ జిల్లా నాయకులు దంతల రాంబాబు, ఎం సి పి యు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, తెలంగాణ రైతంగా సమితి నల్లడ మాధవ రెడ్డి, అడ్వకెట్ లింగంపల్లి భద్రయ్య, సి పి యు ఎస్ ఐ ఆర్ ఎం చామకూరి నర్సయ్య, దళిత మహాసభ రాష్ట్ర నాయకుడు వెంకట్ యాదవ్, సిపిఐ ఎం ఎల్ రాంచంద్రన్ బాలస్వామి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు తాగేళ్ల జెనర్ధన్, పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు,, సందీప్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు (సర్వరం,) ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షకార్యదర్శిలు కామల్ల నవీన్,గంట నాగయ్య, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి వి. నర్సింహారావు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకట్ బి ఓ సి జిల్లా కార్యదర్శి దేసోజు మధు పోరడ్ల దశరధ, బొల్లె వెంకన్న, ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి నజీర్,సిపిఎం జిల్లా నాయకులు పులు సు సత్యం పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత, ఐ ఎఫ్ టు యు జిల్లా నాయకుడు సామా నర్సిరెడ్డి ,సిపిఎం నాయకు రాలు స్వరాజ్యం, పిఓ డబ్ల్యు జిల్లా నాయకుడు రామలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి: వంశీరెడ్డీ

**కూకట్‌పల్లి, డిసెంబర్ 12 వెలుతురు:**
శ్రీ చౌడేశ్వరి మాత ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ వంశీరెడ్డీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోనీ బాగ్ అమీర్ లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ చౌడేశ్వరి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికీ తమ సహకారం ఎప్పుడు ఉంటుందని, అమ్మవారి కరుణ కటాక్షలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భత్తుల మల్లేష్ యాదవ్, కూకట్ పల్లి యాదవ్ సంఘం అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, బత్తుల పాండు, ప్రవీణ్ యాదవ్, ప్రభాకర్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### కోహిర్ మండలంలోని పలు గ్రామాల్లో

# అభివృద్ధి, సేవా కార్యక్రమాలు

### పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా:ఏ. చంద్రశేఖర్

### మాజీ టిజిడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 12:**
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని పిచారగడి తండా, మాచిరెడ్డి పల్లి, సజ్జాపూర్, గ్రామాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త కె. ప్రసాద్ రెడ్డి నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా



కార్యక్రమాలలో జహీరాబాద్ ఇంచార్జ్ డా:ఏ. చంద్రశేఖర్ తో కలిసి మాజీ టిజిడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొని 80 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైక్కిళ్లను పంపిణీ చేశారు. అనంతరం కోత్తుర్ (కే) గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కోహిర్ మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన

- అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...
- రాబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పలుకాలి..
- మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్..

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 12:**
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని పిచారగడి తండా, మాచిరెడ్డి పల్లి, సజ్జాపూర్,గ్రామాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త కె. ప్రసాద్ రెడ్డి నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో జహీరాబాద్ ఇంచార్జ్ డా:ఏ. చంద్రశేఖర్ పాల్గొని 80 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైక్కిళ్లను పంపిణీ చేశారు. అనంతరం కోత్తుర్ (కే) గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ శేఖర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడుతూ ప్రజలకు సేవలు అందించడం పట్ల కే ప్రసాద్ రెడ్డిని మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ అభినందించి సన్మానించారు.

కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సర కాలం పుర్తి అయిన పరిపాలన సందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నాయని, రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టానున్నారని అన్నారు. అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాన్నున రోజులలో జరిగే గ్రామ పంచాయతి ఎన్నికలో కూడ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా తెలుపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్, డిసిసి ప్రెసిడెంట్ ముల్తాని, ఉగ్గెల్లి రాములు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్, మాజీ వైస్ ఎంపీపీ షకీర్ అలీ, మాజీ ఎంపీపీ షౌకత్, కోహిర్ పట్టణ అధ్యక్షులు షౌకత్, మాజీ ఎంపీటీసీలు దుర్గ ప్రసాద్, జ్ఞాన రత్నం, హన్నాన్ జావీద్, వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజమిల్, ఫయాజ్, కాంగ్రెస్ నాయకులు మురజల్, వినోద్, అడవి రెడ్డి, జగదీష్ స్వామి, సురేష్, సుధాకర్,నయిమ్, గౌస్ ఉద్దీన్, మోయిజ్, నర్సింలు, ప్రభు, దేవప్ప, రియాజ్, అంజయ్య, నర్సింహులు, రవి, అనిల్, మంగునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా వాహనాల తనిఖీలు..

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు తప్పవు..

### ఝురాసంగం ఎస్ ఐ నరేష్

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 12:**
సంగారెడ్డి జిల్లా ఝురాసంగం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్పానగర్ వద్ద గురువారం సాయంత్రం తమ సిబ్బందితో కలిసి వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరిగిందని ఝురాసంగం ఎస్ ఐ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధృవికరనపత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు



ఇవ్వకూడదని, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్ల పై వాహనాలు నడపరాదనీ సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. ఈ రోజు నిర్వహించిన తనిఖీల్లో ఎస్ ఐ నరేష్ తోపాటు ఝురాసంగం పి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయండి

### బేసిక్ పే అమలు చేసి...ఉద్యోగ భద్రత కల్పించాలి : బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి వెలుతురు:**
ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్దీకరించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.

సమగ్ర శిక్షలో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, కూడా ఏండ్ల తరబడిగా వారు చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని, వారిని క్రమబద్ధీకరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని, ప్రజపాలనలో నైనా వారికి న్యాయం చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని, ఇపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పే స్కేల్ ఇస్తున్నారని, ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు.

తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా వారికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు.

ప్రతి ఉద్యోగికి 10 లక్షల రూపాయల జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని,

ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ,




విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించి,12 నెలల వేతనం ఇవ్వాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ముఖ్యమంత్రి తో మాట్లాడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు భీమన్న నాయుడు, మహేందర్ నాయుడు, శివ శంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు వహీద్, లోహిత, శ్రీలత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అల్లం, ఆలుగడ్డ సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం...

### పాల్గొన్న ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్రవేత్తలు

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోగల రైతువేదిక భవనంలో అల్లం మరియు ఆలుగడ్డ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరువాక కేంద్రం (డిఏఏటిటిసి) - సంగుపేట్ శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ రైతులకు ప్రధానంగా అల్లంలో మట్టి ఎగద్రోసే పద్ధతి (ఎర్తింగ్ అప్) వల్ల దుంపను సూర్యరశ్మి నుండి కాపాడటమే గాక, గాలి, నీరు ప్రసరణ



సక్రమంగా అంది దుంప బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఆలుగడ్డ పంటలో సమగ్ర యాజమాన్యం అనగా నీటి పారుదల, ఎరువుల ఆవశ్యకత, చీడపీడల యాజమాన్య పద్ధతులు రైతులకు తెలియ జేశారు. ముఖ్యంగా ఆలుగడ్డ పంటలో ఎక్కువగా నష్టపరిచే దుంపతొలుచుపురుగు యాజమాన్యం మరియు నివారణా చర్యలు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ ప్రదీప్ కుమార్, డిఏఏటిటిసి వైపి -1 శ్రీకాంత్, గ్రామ రైతులు మోహన్, గోపాల్ రెడ్డి, విఠల్ రెడ్డి,రాజు, సలీం, శంశుద్దిన్, శివకుమార్, అష్ఫల్ మియ, బాబు, జగన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే ఉద్యోగుల ఎన్నికలలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఘన విజయం

జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 12:
దేశ వ్యాప్తంగా జరిగిన రైల్వే ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికలలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ కార్యదర్శి డాక్టర్ శంకర్ రావు, డివిజనల్ కార్యదర్శి పి రవీందర్ నాయకత్వంలో మజ్దూర్ యూనియన్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ బ్రాంచ్ చైర్మన్ మాధవ కృష్ణ ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

## బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా..

**- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 12:
బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల ప్రమాదాల బారినపడి మరణించిన రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రాస అశోక్ కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల



బీమ చెక్కును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా కార్యకర్తల కుటుంబీకులకు పంపిణి చేశారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు.

## నటుడు మోహన్‌బాబు జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలి

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన**

సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు, డిసెంబర్ 12:
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జర్నలిస్ట్ పై మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తూ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం మండల రిపోర్టర్స్



కొండ శ్రీకాంత్, కలకొండ సంజీవ,ఎస్.కె పాషా,పందుల నర్సింహ,పాలకుర్ల యాదయ్య,కొండ శ్రీనివాస్,చిలివేరు అంజయ్య, చిలివేరు విరేశం, గంగాపురం సాయి గౌడ్, ఉప్పల వెంకటేష్,చిలివేరు రమేష్, బాకారం నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## మాడల్ స్కూల్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

జహీరాబాద్, వెలుతురు, డిసెంబర్ 12:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల కేంద్రంలోగల మాడల్ స్కూల్ ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి డబ్ల్యూ ఓ లలిత కుమారి మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సకాల గురించి విద్యార్థులకు వివరించారు. పిల్లల తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల ప్రేమతో ఉండాలని వారికి





పాఠశాలలకు పంపించాలని ఆమె అన్నారు దివ్యాంగుల పట్ల ఏమాత్రం ఎవరు చిన్న చూపు చూడవద్దన్నారు. అనంతరం సీఎం కప్ క్రీడా పోటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తేనవతి, ఎంపిడిఓ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయి కోటి నర్సిములు, రబ్బానీ, మాడల్ స్కూల్ పిడి షారుబాయ్ , కాంగ్రెస్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, రాజేందర్ సింగ్ డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఈదులనాగులపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

**దర్శించుకున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**

తెల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 12:
తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోనిఈదులనాగులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో ఈదులనాగులపల్లి గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ & రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

## సిపిఎం జనజాతర బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలి

**సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు జల్లెల పెంటయ్య**

రామన్నపేట, వెలుతురు న్యూస్ డిసెంబర్ 12:
ఈనెల 15న చౌటుప్పల్లో జరిగే జన జాతర బహిరంగ సభకు రావన్నపేట మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు హాజరై జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పులుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడి గోడ పత్రికను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మూడవ మహాసభలు 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్నాయని. ఈ మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు తీర్మానాలు చేసి ఉద్యమాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. మహాసభలు జయ




ప్రదం చేయాలని సిపిఎం కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలుగూరి అంజయ్య ,కల్లూరి నాగేష్ మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్ ,భావండ్లపల్లి బాలరాజు ,నాగటి ఉపేందర్ ,గొరిగే సోములు ,వేముల సైదులు ,ఎండి రషీద్ ,పులిబిక్షం,మేడి గణేష్ ,ఆమనగంటి నగేష్,కూనూరు మల్లేశం, నోముల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, ఎర్ర కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గుజ్జ గ్రామ నూతన బూత్ కమిటీల ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు డిసెంబర్ 12:
సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో భారతీయ జనతా జాతీయ పార్టీ ఆదేశాల మేరకు బూత్ సమావేశం నిర్వహించారు. గుజ్జ గ్రామంలో గల 92,93,94 నూతన బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. 92వ బూత్ అధ్యక్షుడిగా బంగారు సతీష్ కుమార్, 93వ బూత అధ్యక్షుడిగా శ్రీపతి నరసింహారెడ్డి,94వ బూత్ అధ్యక్షుడిగా చాడ శ్రీశైలం ను పార్టీ కుటుంబ సభ్యుల అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు కుకుడాల మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను, బిసి మండల నాయకులు చాడ అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ చాడ రాములు, సీనియర్ నాయకులు కూకుడాల ఆదిరెడ్డి, కుకుడాల సత్యనారాయణరెడ్డి, చాడ నరసింహ, మాజీ వార్డ్ నెంబర్ దోటి శ్రీనివాస్, బంగారు నవీన్, పర్సనబోయిన శంకర్, పోలోజు వెంకటేష్, వెలిజాల శ్రీఖంత్,గంగదేవి మారయ్య, పర్సనబోయిన గోపాల్, చాడ మల్లేష్, గోపరాజు



మల్లేష్, తోకల శేఖర్, పగిళ్ల శ్రీను, నీలా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ

వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 12
సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ పూర్వ వాస్తవ్యులు, ప్రస్తుతం సూర్యాపేటకు చెందిన పూర్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, ప్రస్తుతం సూర్యాపేట శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఫ్యాకల్టీ, మానవతావాది పేరూరి వెంకన్న అండాలు ల ప్రథమ పుత్రుడు చి. నిఖిల్ వివాహము మెట్టు ఇందుమతి వెంకటేశం ల ప్రథమ పుత్రిక చి ల సౌ ప్రమత శ్రీ తో బంధువులు, స్నేహితులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు,ఆత్మీయుల సమక్షంలో బుధవారం సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరువు, ఆర్ సి పురం, బీరంగూడ శ్రీ బాలాజీ గ్రాండ్ కన్వెన్షన్ హాలులో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ రిసెప్షన్ వేడుకలు గురువారం సూర్యాపేటలోని రవి మహల్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి. రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గోల్డ్ మెడలిస్ట్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ అనసూయ, సీనియర్ జర్నలిస్ట్ పుప్పాల వేణు నాయుడు అరుణ దంపతులు, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, పెన్ పహాడ్ సిలువేరు ఉపేందర్, కొండ వెంకన్న, లక్ష్మీనారాయణ, కేసగాని శంకర్ తదితరులు.



## 59 ఉప కులాలు అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

**- యంజెఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్**

వెలుతురు న్యూస్, సూర్యాపేట:
డిసెంబర్ 12 యస్సీ వర్గీకరణ వన్ మెన్ కమిషన్ విచారణ తో 59 యస్సీ ఉప కులాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని యం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్ అన్నారు గురువారం యస్సీ వర్గీకరణ వన్ మెన్ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. అనంతరం లక్ష్మణ్ పలు విషయాలు వెల్లడించారు.

రాజ్యాంగ అమలు చేయబడి సుమారు 75 సంవత్సరాల నుంచి నేటి వరకు అనేక అంశాల పట్ల మార్పులు జరిగాయని, కేవలం మాదిగ మాదిగ ఉప కులాల జీవన విధానం, విద్యా, వైద్య ఆరోగ్య,ఆర్థిక ,స్థితి గతులు మారడం లేదని, కనీస అవసరాలు కూడా తీరటం లేదని, కూడు, గుడ్డ, నీడ తో పాటు ఆర్థిక రాజకీయ రంగాలలో తీరని అన్యాయం జరుగుతుందని



తెలిపారు. ఇంకా గ్రామాలలో డప్పు కొట్టి చెప్పులు కుట్టి జీవిస్తున్న వారికి ఏ ఒక్క అవకాశం లభించడం లేదని, ప్రతి కులానికి సమాన అవకాశాలు దక్కే విధంగా వన్ మెన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గట్టి గుండ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబర్ పేట్ 4వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, డిసెంబర్ 12:** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 4వ వార్డు బృందావన్ కాలనీలో 8.5 లక్షల రూపాయల నిధులు అలాగే ఉంది బ్యాంక్ కాలనీలో 4.5 లక్షల రూపాయల నిధులతో నూతన సి.సి.రోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ పండుగుల జయశ్రీ రాజుతో కలిసి శంకుస్థాపన చేసిన స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి,బ్యాంక్ కాలనీ ప్రెసిడెంట్ రాకేష్ గౌడ్,సంతోష్ గౌడ్,ఏఈ సుమంత్,కాంట్రాక్టర్ స్వామి,పద్మ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రంజిత్‌కు జరిగిన సర్జరీ

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 12:** సినిమా నటుడు మంచు మోహన్ బాబు చేతిలో దాడికి గురైన జర్నలిస్ట్ రంజిత్ హెల్త్ బులిటెన్‌ను విడుదల చేశారు, ఆయన కు యశోద హాస్పిటల్స్ లో జైగోమేటిక్ బోన్ సర్జరీ కంటికి, చెవి భాగంలో సర్జరీ చేసిన యశోద వైద్యులు అలాగే బోన్ మొత్తం మూడు లెయర్లలో ఫ్రాక్చర్ సర్జరీ చేసి స్టీల్ ప్లేట్‌లు అమర్చినట్లుగా వైద్యులు తెలిపారు.



3 గంటల పాటు సర్జరీ నిర్వహించిన వైద్యులు, 24 గంటల వరకు అబ్జర్వేషన్‌లో నే రంజిత్‌ను ఉంచనున్నారు. జర్నలిస్టుల పోరాటం ఫలించింది. మోహన్‌బాబుపై పోలీసులు హత్యాయత్నం కేసును నమోదు చేశారు.

## శంకరాచారిని అభినంభించిన చుక్క గిరి



**వెలుతురు, వనస్థలిపురం,డిసెంబర్ 12:** సామాజిక ప్రోత్సాహక వేదికను గుర్తించి ఢిల్లీ జాతీయ స్థాయిలో విశ్వకర్మ లీడర్ అవార్డును అందుకున్న అందోజు.శంకరాచారి కి రాష్ట్ర విద్యుత్ శాఖ కార్మిక సంఘం నాయకులు చుక్క గిరి తదితరులు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో దుబాయ్ మధు ఇతరులు పాల్గొన్నారు,

## పార్టీ కోసం పని చేసిన వారిని పట్టించుకోరా?

### తమకు సమాచారం ఇవ్వకుండానే ఫైనల్ చేస్తారా?

### సొంత పార్టీ నేతలపై జగ్గారెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్ 12 (వెలుతురు):** పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని ఎవరూ పట్టించుకోరా? అని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సొంత పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, దీపాదాస్ మున్షిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తాము సీనియర్లమని, తమను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కొత్త వారికి ప్రాధాన్యత ఇచ్చే విషయం ఖరారయ్యే వరకు తమకు సమాచారం ఇవ్వరా? అని నిలదీశారు. పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని పట్టించుకోవాలన్నారు. అసలు విష్ణు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారా? లేక వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా? అని నిలదీశారు. మెదక్ జిల్లాను తానే చూస్తున్నానని చెప్పిన విష్ణు ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు. దీపాదాస్ కూడా తెలంగాణ రాష్ట్రానికే పని చేస్తున్నారా? వేరే రాష్ట్రానికి వెళ్లారా? అని చురక అంటించారు.

## కోర్టుకు హాజరు కాలేకపోతున్నా.. మరో తేదీ ఇవ్వండి

### నాగార్జున 'పరువు నష్టం కేసు'లో కోర్టుకు తెలిపిన కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబర్ 12 (వెలుతురు):** సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో తాను కోర్టుకు హాజరుకాలేకపోతున్నానని, మరో తేదీ ఇవ్వాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసింది. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో మంత్రికి ఇదివరకే కోర్టు సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది.అయితే మంత్రిగా వివిధ కార్యక్రమాల కారణంగా సురేఖ విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ ఇస్తే హాజరవుతారని కోర్టుకు తెలిపారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

## తిరుపతిలో భారీ వర్షం

### జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులకు అధికారుల సూచన

**తిరుమల, డిసెంబర్ 12 (వెలుతురు):** తిరుపతిలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హితవు చెప్పారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాప వినాశనం, శ్రీవారి పదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గో గర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి బయటకు నీరు ఔట్ ఫ్లో అవుతున్నది. భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది. వెస్ట్ చర్చి చౌరస్తాలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతం వర్షపు నీటితో నిండిపోవడంతో అధికారులు వాహనాలను దారి మళ్లించారు.

## ఈనెల 14న సంక్షేమ, పాఠశాలల్లో పండుగ కార్యక్రమాలు నిర్వహించాలి: రంగారెడ్డి జిల్లా కలెక్టర్

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 12:** సంక్షేమ గృహాలు, పాఠశాలలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమమును పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతంపెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగానిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఈనెల 14న శనివారం నాడు జిల్లాలో గల 57 రెసిడెన్షియల్ పాఠశాలల్లో, 99 సంక్షేమ హాస్టల్స్ లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లను ముందుగానే చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ,అధికారులు, జిల్లా స్థాయి స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమహాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల పరిసరాలను, తరగతి గదులను, మరుగుదొడ్లను, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాగు నీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా హాస్టల్ వార్డెన్స్, పాఠశాల



ప్రిన్సిపల్స్, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కలిసి భోజనం చేసే విధంగా,అందుకు అనుగుణంగావిద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు డైట్ చార్జీల పెంపు కార్యక్రమం జరగాలని, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం

సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలోవిద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే జిల్లాలో

ప్రతి హాస్టల్ కి ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండాప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పని చేసిజిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, హాస్టల్ వార్డెన్స్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు పథకం

### - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 12:** గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేపై సంబంధిత అధికారులతో జూమ్ సమావేశంద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో స్వంతస్థలం కలిగి ఉన్న వారిని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారినిక్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

ప్రజాపాలనలో జిల్లాలో 3 లక్షల 75 వేల 1300 దరఖస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, వర్డ్ అధికారితో పాటు ఇతర అధికారు లను కూడా నియమించడం జరిగిందని, ఇందిరమ్మఇండ్ల దరఖాస్తుల పరిశీలిన కార్యక్రమాన్ని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇండ్ల నిర్మాణానికి బేస్మెంట్ స్థాయిలో కొంత, రూఫ్ లెవెల్ లో కొంత మొత్తంగా ప్రతి ఒక ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా స్థలంలేని నిరుపేదలకు కూడా రెండవ దశలో ఇండ్ల నిర్మాణానికి అవకాశంకల్పిస్తుందని తెలిపారు. మండల స్థాయి నుండి ఇద్దరు చొప్పున,మున్సిపాలిటీల నుండి



నలుగురు చొప్పున ఎంపిక చేసి మాస్టర్ ట్రైనర్ల చేతశిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లోనమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఒక ప్రణాళికా పరంగా నిర్వహించాలనిన్నారు.

సర్వే నమోదులో ఏదైన సమస్యలు వస్తే, నివృత్తి చేయడానికి ప్రతి మండలంలో, మున్సిపాలిటీ పరిధిలో కంట్రోల్ రూములను, అదే విధంగా కలెక్టరేట్ లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సందేహాలను నివృత్తి చేస్తారని అన్నారు. ఈ నెల 16 వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం అవుతుందని అన్నారు.

సర్వే నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు,అనంతరం ఈ నెల 15, 16వ తేదీలలో గ్రూప్- II పరీక్షలనిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందుగానే కేంద్రాలకు వెళ్ళి ఏర్పాట్లను చూడాలని అన్నారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా స్పెషల్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలోని టెక్సస్‌లో హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్

### కుప్పకూలిపోయి రెండు ముక్కలైన విమానం

**టెక్సాస్,డిసెంబర్ 12(వెలుతురు):** అమెరికాలో దక్షిణ టెక్సాస్ హైవేపై బుధవారం ఓ చిన్న ట్విన్ ఇంజిన్ ప్రొపెల్లర్ విమానం మూడు కార్లను ఢీకొట్టింది. ఆ విమానం హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ప్రయత్నించిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఒక చిన్న విమానం దక్షిణ టెక్సాస్ హైవేపై క్రాష్ ల్యాండింగ్ కు ప్రయత్నించింది. అంతకు ముందు తక్కువ ఎత్తులో ఎగురుతూ, రోడ్డుపై వెళ్తున్న పలు వాహనాలను ఢీ కొట్టింది. అనంతరం హైవే పై ఉన్న ఒక బ్రిడ్జిని ఢీ కొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో ఆ చిన్న విమానం రెండు ముక్కలైంది. విమాన శకలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడడంతో ఆ హైవే పై భారీగా వాహనాలు నిలిచిపోయి, ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.టెక్సాస్ లోని విక్టోరియాలోని స్టేట్ హైవే లూప్ 463పై మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలు కాగా, ముగ్గురికి ప్రాణాపాయం తప్పింది. నాలుగో వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక కేంద్రానికి తరలించారు. హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ముందు విమానం తక్కువగా ఎగురుతూ పలు వాహనాలను ఢీకొట్టింది.

విమానం ప్రమాదానికి ముందు రోడ్డుపైకి దిగుతున్న దృశ్యాలను సోషల్ మీడియా ఫుటేజీలో చిత్రీకరించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, పలువురికి గాయాలయ్యాయని విక్టోరియా పోలీస్ డిపార్ట్ మెంట్ డిప్యూటీ





పోలీస్ చీఫ్ ఎలిన్ మోయా తెలిపారు. ఎమర్జెన్సీ రెస్పాండెంట్స్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయం చేసి శిథిలాలను తొలగించారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు దారితీసిన సంఘటనలను క్రోడీకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నేషనల్ ట్రాన్స్పోర్టేషన్ సేఫ్టీ బోర్డు (ఎన్టీఎస్బీ)కి సమాచారం అందించి మరింత లోతుగా దర్యాప్తు చేయాలని భావిస్తున్నారు. ఆ విమానం క్రాష్ ల్యాండ్ కావడాన్ని కొందరు వాహనదారులు తమ స్మార్ట్ ఫోన్స్ లో చిత్రించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విమానం అకస్మాత్తుగా దిగడం, తరువాత కూలిపోవడం ఆశ్చర్యానికి గురిచేసిందని సాక్షులు వర్ణించారు. "అది అలా పడిపోవడం చూస్తే భయం వేసింది" అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక వ్యక్తి చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత తాను విమానం వద్దకు వచ్చానని, పైలట్ స్పృహలో ఉన్నాడని, కానీ అతడిని బయటకు తీయలేకపోయానని వివరించారు.

## మోహన్ బాబు మీడియాకి క్షమాపణలు చెప్పాలి

### మోహన్ బాబు కొడుకు మీడియాను పిలిచాడు

### అందుకే మీడియా ఇంటి లోపలికి వెళ్లింది

### మీ ఇంటి ఇష్యూ మీ ఇంట్లో పెట్టుకుంటే బాగుంటది

### కానీ మీరే ఇంటి ఇష్యూని పబ్లిక్‌లో పెట్టేశారు

### బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 12 (వెలుతురు):** మంచు ఫ్యామిలీ వివాదం గంటకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ వివాదంలోకి రాజకీయ నాయకులు ఎంట్రీ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మంచు ఫ్యామిలీ ఇష్యూ గురించి కీలక వ్యాఖ్యాలు. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలని సూచించారు. రాజాసింగ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.'మోహన్ బాబు మీడియాకి క్షమాపణలు చెప్పాలి. మోహన్ బాబు కొడుకు మీడియాను పిలిచాడు. అందుకే మీడియా ఇంటి లోపలికి వెళ్లింది. మీ ఇంటి ఇష్యూ మీ ఇంట్లో పెట్టుకుంటే బాగుంటది.. కానీ పబ్లిక్‌లో పెట్టేశారు. మోహన్ బాబుకి నా సజెషన్.. ఈ ఇష్యూని ఇలానే వదిలేస్తే చాలా పెద్దది అవుతుంది. మీరు మీడియాకి క్షమాపణలు చెప్పాలి.. గాయాలైన రిపోర్టర్‌ను వెళ్లి కలవండి' అని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సూచించారు. మోహన్ బాబు దాడిలో గాయపడ్డ జర్నలిస్ట్ రంజిత్‌కు యశోద ఆస్పత్రిలో సర్జరీ జరిగింది. జైగోమాటిక్ బోన్‌ను వైద్యుల బృందం సరిచేసింది. కంటికి, చెవికి మధ్య మూడు లెవెల్స్‌లో ఫ్రాక్చర్లు అయ్యాయి. జైగోమాటిక్ ఎముక మూడు చోట్ల విరిగింది. ఫ్రాక్చర్లు అయిన చోట సర్జరీ చేసి.. స్టీల్ ప్లేట్ అమర్చారు యశోద ఆస్పత్రి వైద్యులు. రంజిత్‌ను అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు చెబుతున్నారు. అటు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మోహన్ బాబు.. డిశ్చార్జ్ అయ్యారు. రెండు రోజుల పాటు ఆస్పత్రిలో ఉన్న మోహన్‌బాబుకు.. వైద్యులు చికిత్స అందించారు. అటు మోహన్ బాబుపై పహాడీ షరీఫ్ పోలీసులు అటెంప్ట్ కేసు నమోదు చేశారు. ఓ టీవీ ఛానెల్ ప్రతినిధిపై దాడి ఘటనలో మోహన్ బాబుపై మొదట బీఎన్ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు పోలీసులు నమోదు చేశారు. ఈ కేసుపై లీగల్ ఒపీనియన్ తీసుకున్న తెలంగాణ పోలీసులు.. 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో కాస్త ఊరట లభించింది. పోలీసుల ఎదుట విచారణ నుంచి మినహాయింపు ఇస్తూ.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మంచు కుటుంబ వ్యవహారం, మీడియాపై మోహన్ బాబు దాడి ఘటనపై విచారణకు హాజరుకావాలని రాచకొండ సీపీ నోటీసులు జారీ చేశారు. మీడియాపై దాడికి సంబంధించి మోహన్ బాబుపై కేసు కూడా నమోదైంది. అయితే.. పోలీసుల నోటీసులపై మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. మంచు ఫ్యామిలీ వివాదం నడుస్తున్న నేపథ్యంలో.. సోషల్ మీడియాలో మంచు లక్ష్మి మరో పోస్ట్ చేశారు. ప్రపంచంలో ఏదీ మీది కానప్పుడు.. ఏం కోల్పోతారని భయపడుతున్నారంటూ ట్వీట్ చేశారు. మోహన్ బాబుపై కేసు నేపథ్యంలో మంచు లక్ష్మి పోస్టు చర్చనీయాంశంగా మారింది. ఆమె ఎవరిని ఉద్దేశించి ఈ పోస్టు చేశారనే చర్చ జరుగుతోంది.

## ప్రకటనలు కాదు కావల్సింది.. పథకాలు

### ఎక్స్‌వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా

**హైదరాబాద్, డిసెంబర్ 12 (వెలుతురు):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతో కాలం గడుపుతుందని, కావల్సింది ప్రకటనలు కాదని పథకాలని అవి గుర్తుపెట్టుకుంటే మంచిదని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. కోతలు, కూతలు కాదు చేతలు కావాలంటూ చురకలంటించారు. అధికారంలోకి వస్తే ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని ఊదరగొటారన్నారు. కానీ ఏడాదిగా ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. అర్హుల కోసం, అమలు కోసం మంత్రివర్గ ఉపసంఘం అని సభలు, సమావేశాలు పెట్టారని, ఏడాదిగా రైతుబంధు మీద కొండను తవ్వి ఎలుకను పట్టలేదు.. మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఊసేలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం అబద్దాలు చెప్పారని, అధికారం దక్కిన తర్వాత పథకాల ఎగవేతకు కుంటిసాకులు వెతుకుతున్నారని విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో మీసం మెలేసిన రైతన్నలను.. ఏడాది కాంగ్రెస్ పాలనలోనే అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలని సూచించారు. వర్షం కురుస్తుందో లేదో, సాగునీరు, కరెంట్, పెట్టిన పెట్టుబడికి తగిన దిగుబడి వస్తుందో.. లేదో? అని తెలియకున్నా భూమిని నమ్మి సేద్యం చేసి ప్రపంచానికి బువ్వను అందించే రైతన్నలకు భరోసా ఇవ్వాలన్నారు. అమ్మల విషయంలో, అన్నదాతల విషయంలో వివక్ష చూపొద్దన్నారు.



## మాదిగ జాతిని జాగృతం చేయడం కోసం కమిటీ

**మాదిగ మిత్రమండలి హడ్ హక్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపయ్య**

**గోదావరిఖని, డిసెంబర్ 12, (వెలుతురు):**
మాదిగ జాతిని జాగృతం చేయడంలో భాగంగా మాదిగ మిత్రమండలి హాడ్ హక్ కమిటీని వేయడం జరిగిందని మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ మిత్రమండలి హడ్ హక్ కమిటి మెంబర్లుగా బూసిపాక సంతోష్,దాసరి ఎల్లయ్య,నర్వెట్ల నర్సయ్య,బరికెల ప్రభుదాస్, మాటూరి మనుమంత్,ఉప్పులేటి మురళీ లను ప్రకటించారు. ఈ హాడ్ హక్ కమిటి వెనుకబడిన మాదిగ జాతి బిడ్డలను గుర్తించడానికి త్వరలో బస్తిబాట చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనాన్ని పెంచాలని,చెప్పులు కుట్టే వారికి టేలాలను కల్పించాలని, కార్పొరేషన్ పరిధిలో జాంబోవంతుని విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మాదిగ మిత్రమండలి రాష్ట్ర కార్యదర్శి తొడగొండ నర్సయ్య,దాసరి ఎల్లయ్య, బూసిపాక సంతోష్,నర్వెట్ల నర్సయ్య,బరికెల ప్రభుదాస్, మాటూరి మనుమంత్,ఉప్పులేటి మురళీ, కర్రావుల ఓదెలు, ఇరుగురాల్ల సంతోష్,మచ్చ విశ్వాస్,పంగ రవి, మంద రాజమౌళి, పాల్గొన్నారు.

## డబ్బులు తీసుకొని పని చేయలేదని రాజమౌళి చేసిన ఆరోపణలో నిజం లేదు

**- ఏఐటిసి నాయకులు కేస్వామి, ఆరెల్లిపోషం**

**గోదావరిఖని, డిసెంబర్ 12, (వెలుతురు):**
ఏఐటీయూసీ,అద్యక్షులు సీతారామయ్య మెడికల్ అన్‌ఫిట్ విషయంలో డబ్బులు తీసుకొని పనిచేయలేదు అని ఇనుముల రాజమౌళి, చేసిన దాంట్లో నిజం లేదని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కె. స్వామి,అర్జీ వన్ కార్యదర్శిఅరేల్లి పోశం, ఖండించారు.




గోదావరిఖని భాస్కర్ రావు, భవన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇనుముల రాజమౌళి తమ అధ్యక్షునిపై చేసిన ఆరోపణపై సీతారామయ్య అడిగి నిజాలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఇనుముల రాజమౌళి అనే వ్యక్తి ముందుగా మరో వ్యక్తితో మెడికల్ అన్ ఫిట్, చేయించుకోవడానికి వెళ్లారని అది ఫిట్ ఫర్ జాబ్ అని వచ్చిన పిదప సీతారామయ్య సంప్రదించడంతో తాను ప్రజానాట్యమండలి సభ్యుడు కావడంతో సరే తమకు ఉన్న పలుకుబడితో పని చేయించవచ్చున్న నమ్మకంతో రాజమౌళికి భరోసా ఇవ్వడం జరిగిందని కానీఆపనికాకపోవడంతోమంచి చేద్దామన్న సీతారామయ్య ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందని తెలిపారు. ఈ విషయంలో తనకు ఏదైనా అన్యాయం జరిగిందని అనిపిస్తే ఏఐటీయూసీ, నాయకులతో మంచి సంబంధాలు ఉన్న రాజమౌళి తమను సంప్రదించి ఉంటే బాగుండునని, కానీ అనవసరం ప్రెస్ మీట్లు పెట్టి ఏఐటీయూసీ, నాయకున్ని బదనాం చేయాలని చూడడం సరైంది కాదన్నారు. ఆరేల్లి పోశం మాట్లాడుతూ సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మళ్ళీ సి పి ఆర్ ఎంఎస్, కట్టుకునే సమయం వచ్చిందని, ఈనెల నుండి మార్చి 31 వరకు సి పి ఆర్ ఎం ఎస్, కు సంబంధించిన డబ్బులు కట్టుకొని 8 లక్షల వరకు ఉచిత హాస్పటల్ ట్రీట్మెంట్ పొందాలని కోరారు. అలాగే 2023,24 సంవత్సరంలో రిటైర్డ్ అయిన కార్మికులకు లాభాల వాటా కూడా ఈరోజు నుండి పడుతుందని తెలిపారు.కార్మికులు తమ ఖాతాలను చెక్ చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, నాయకులు ఉప్పులేటి తిరుపతి,షేక్ అజీం, వి.సుమన్, ఆర్.మహేష్,వి.కిరణ్, కే. రాజేశ్,ఎరవెల్లి రాజయ్య,బండి సతీష్,జనగామ జగదీశ్వర్, పల్లె లింగయ్య, పాల్గొన్నారు.

## ఎన్టిపిసిలో 29 కోట్లతో ఏర్పాటవుతున్న త్రీ ఇంటూ 8 ప్రాజెక్ట్

**నిర్మాణంలో నుండి ప్రభావిత గ్రామాలకు 1000 కోట్లను ఎన్ టి పి సి, ప్రకటించాలి : ఎన్టిపిసి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అసిఫ్ పాషా**

**గోదావరిఖని, డిసెంబర్ 12, (వెలుతురు):** ఎన్టీపీసీలో 29 వేల కోట్లతో ఏర్పాటు అవుతున్న త్రీ ఇంటూ 8 హండ్రెడ్ ప్రాజెక్ట్ నిర్మాణంలో నుండి ప్రభావిత గ్రామాల వెల్ఫేర్ కోసం వెయ్యి కోట్లను ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్టీపీసీ పట్టణ అద్యక్షులు ఆసిఫ్ పాషా ఎన్టీపీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.
ఎన్టీపీసీ లో గురువారం ప్రవిత గ్రామాల ప్రజలతో, నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ యాజమాన్యం ప్రభావిత గ్రామాలతో పాటు తొమ్మిది డివిజన్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్లు, డ్రైనేజీలు,విద్యుత్, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోరుకున్న విధంగా స్థానికులకే ఉద్యోగాలకు కల్పించాలని, కాంట్రాక్టు కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నడి సిటీలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను మరోచోటకు తరలించి, ఆ స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని కోరారు. ఎన్టీపీసీ యాజమాన్యం ఎల్కలపల్లి వద్ద చేపడుతున్న గోడ నిర్మాణం ఆపివేసి గ్రామస్థులకు దారి వదలాలని డిమాండ్ చేశారు. ఇదంతా ఈనెల 19న జరుగనున్న ప్రజాభిప్రాయ సేకరణలోపు జరగాలని ఎన్టీపీసీ యాజమాన్యాన్ని ఆసిఫ్ పాషా డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మడిపెల్లి మల్లేష్, బెంద్రం రాజి రెడ్డి, ముచ్చకుర్తి రమేష్, ఈదునూరి మల్లేష్, ఈదునూరి రవి, భరత్ గౌడ్, మెరుగు లింగమూర్తి , గాండ్ల శ్రీనివాస్, కొలని వెంకటరెడ్డి ,రాజ్ కుమార్, హరిప్రసాద్, సిరిసెట్టి సతీష్, నారాయణ, సదానందం, తూము పద్మ , పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో షార్ట్ ఫిలిం షూటింగ్‌ను ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ...

**తిమ్మాపూర్, వెలుతురు డిసెంబర్ 12:**
తిమ్మాపూర్ గ్రామంలో లో కట్ట కింది పొలం కౌలుకిస్తే అనే షార్ట్ ఫిలిం షూటింగ్ ను బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ ప్రారంభించారు. దూలం థియేటర్ యూట్యూబ్ ఛానల్ లో దూలం



తిరుపతి గౌడ్ నిర్మాణ సారధ్యంలో డైరెక్టర్ రాము రామ్మోహన్ ఈ షార్ట్ ఫిలింను తెరకెక్కిస్తున్నారు. ఇట్టి లఘు చిత్రం షూటింగ్లో యాక్టర్స్ దూలం తిరుపతి గౌడ్, క్రిటిక శ్రీ కోడి శ్రీనివాస్, పురుషోత్తం, జగదీష్ హరీష్ ,కెమెరామెన్ సంతోష్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

## జీడికే ఓపెన్ కాస్ట్ 5లో మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం

**- ఎస్ ఓ టు,జి ఎం, గోపాల్ సింగ్**

**గోదావరిఖని, డిసెంబర్ 12, (వెలుతురు):**
జిడికే-5 ఓసినందు "మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశం గురువారం, యస్.ఓ.టు జియం, జియం గోపాల్ సింగ్, ఆధ్వర్యంలో మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించడం జరిగినది.
ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ మన సంస్థ, మన గని,మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి కమిటి సభ్యులు తెలియజెస్తూ సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ ఉత్పత్తి ఉత్పాదకతా పెంచుకోవడం కొరకు టీంల వారిగా ఏర్పాడి సమిష్టి నిర్ణయాలతో సమాలోచనలు చేసి అట్టి వారినిర్ణయాలను పరిగణలోకి తీసుకోవడం వలన ఉత్పత్తి,ఉత్పదకతలు పెంచుటకు అవకాశం లభిస్తుందని, తెలిపారు.



మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరుగురించి వివరించడం జరిగినది.ఉత్పత్తి ఉత్పాదకత, ఓవర్ బర్డెన్,బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించడము జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్ర శేఖర్, ఐఇడి ఎజియం ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, యస్.ఓ.యం అనిల్ గబాలే, సియం.వో.ఐఎ ప్రతినిధి పోనగోటి శ్రీనివాస్,యస్.ఇ రాజన్న,ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ ప్రభుదాస్, సంక్షేమాదికారి ఫిరోజ్ ఖాన్, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## బిజెపి బైక్ ర్యాలీలో పోలీసులు దురుసు ప్రవర్తనపై హెూంశాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తాం..

**స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్న సీఐ : బిజెపి ఇంచార్జ్ కందల సంధ్యారాణి**

**గోదావరిఖని, డిసెంబర్ 12, (వెలుతురు):**
బీజేపీ పార్టీ బైక్ ర్యాలీలో పోలీసుల దురుసు ప్రవర్తనపై కేంద్ర హెూమ్ శాఖకు ఫిర్యాదు చేస్తామని, ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బీజేపీ చేపట్టిన శాంతియుత ర్యాలీని విజయవంతం చేసిన వారందరికీ బీజేపీ రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ధన్యవాదాలు తెలిపారు.

గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం. ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంధ్యారాణి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఏడాది కాలం పాలన ముగిసిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం చెందిందని దాన్ని నిరసిస్తూ బీజేపీ పార్టీ శాంతియుత ర్యాలీ ద్వారా ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వకుండా,నిరుద్యోగ యువతకు 4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేసిందని చేసిందని, రైతులకు 5 వేల రైతు భరోసా, కౌలు రైతులకు కూలి భరోసా ఇవ్వలేదని, అలాగే స్థానికంగా లింగపూర్ భాదితులకు నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేస్తున్న ప్రభుత్వంపై చార్జి షీట్



సమర్పించనున్నామని తెలిపారు. బీజేపీ చేపట్టిన శాంతి ర్యాలిని విచ్చన్నం చేయడానికి పోలీస్ యంత్రాంగం అనుసరించిన చర్యలు సరికాదని అన్నారు. గోదావరిఖని వన్ టౌన్ సీఐ స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో పనిచేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రమంతా ఏ ఆటంకం లేకుండా బీజేపీ శాంతియుత ర్యాలీని చేపడితే రామగుండంలో మాత్రం పోలీసులు ర్యాలీని సాగకుండా అడ్డుకోవడం జరిగిందని అన్నారు. పోలీస్ యంత్రాంగం తమ ప్రవర్తనను మార్చుకోవాలని, ఎప్పుడూ ఒకే ప్రభుత్వం ఉండదని రాబోయేది బీజేపీ ప్రభుత్వమని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

ఈ విలేఖరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మేరుగు హనుమంత్ గౌడ్,ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ,నాయకులు మిట్టపల్లి సంతోష్,బాణాల స్వామి, ఈదునూరి చిరంజీవి, తడగొండ నర్సయ్య, జక్కుల నరహరి,బండారి శ్యామ్, అందే రాజ్ కుమార్, మాదరబోయిన రాకేష్,మచ్చ విశ్వాస్, పద్మ,పంగ రవి, పాల్గొన్నారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- ఆర్జీ. 1 జి ఎం. డి. లలిత్ కుమార్**

**గోదావరిఖని, డిసెంబర్ 12, (వెలుతురు):**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల గురించి అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ ఉన్నతాధికారులతో అర్జీ.1 జియం డి, లలిత్ కుమార్, జిఎం కార్యాలయం సమావేశంహాల్లో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భముగా జియం, మాట్లడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తేది.23.12.2024 న రామగుండం ఏరియా-1లోని స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు సింగరేణి దినోత్సవ వేడుకలు శాఖల వారిగా కెటాయించిన వాటిని అధికారులందరు సమన్వయముతో నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయలని తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు ప్రత్యేక ఆకర్షణగా బొగ్గు తీయు యంత్రాల పనిముట్ల నమూనాలను ప్రదర్శించాలని, అటవి పర్యావరణ, వైద్య సేవలు, సింగరేణి సేవా సమితి స్టాళ్ళను ఏర్పాటు చేయలని అలాగే ఉత్తమ కార్మికులు ఎంపిక మరియు స్వయం ఉపాధి పొందుతున్న మహిళల ఎంపిక, ఉత్తమ సింగరేణి గృహాల ఎంపిక మరియు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమములతో అంగరంగా వైభముగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు కుడా చేపట్టడం జరిగినదని తెలిపారు.
గృహ శోభ పోటీలు :- 19 వ తేదీ ఉదయం పర్యావరణ సహిత పచ్చదనంతో ఆహ్లదకరమైన గృహములు అనగా కంపెనీ క్వార్టర్స్ మాత్రమే పోటీలు నిర్వహించబడును. పోటీలలో పాల్గోను ఆసక్తి గల ఉద్యోగులు తమ పేరు, క్వార్టర్ నెం, సెల్ పోన్ నెం తదితర వివరములను ఆర్జీ-1 జియం కార్యలయం లోని సింగరేణి సేవా సమితి కార్యలయం నందు నమోదు చేసుకొనగలరు.
వెల్ బేబి షో పోటీలు 19. తేదీనసింగరేణిలో పని చేయు



ఉద్యోగుల 5సంవత్సరములలోపు బాల బాలికలు మాత్రమే ఈ పోటీలలో అర్హులు అట్టి వారు తమ హాస్పటల్ బుక్ ఎంప్లాయ్ ఐడి కార్డు తీసుకొని రాగలరు.
ఈ పోటీలలో కింగ్, ప్రిన్స్ ఏరియా లెవల్ మరియు కార్పోరేట్ లెవల్ లోఎంపిక చేసిన వారిని సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రదాన వేడుకలలో బహుమతులను అందజేయబడును. పోటిలలో పాల్గోను ఆసక్తి గల ఉద్యోగులు తమ పేరు, పదవి, ఎంప్లాయ్ కోడ్, డిపార్ట్మెంట్/గని సెల్ పోన్ నెం తదితర వివరములను సింగరేణి ఏరియా హాస్పటల్ నందు నమోదు చేసుకొనగలరు. వెల్ బేబి షో పోటీలు తేది. 19న సాయంత్రం 4.00 గంటలకు నిర్వహిం చబడును. దీపాళంకరణ పోటీలు తేది.20.న మహిళలకు యువతులకు సాయంత్రం 4.00 గంటలకు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు దీపాళంకరణ పోటీలు నిర్వహించబడును.
ఆటల పోటీలు తేది. 21న మధ్యాహ్నం 3.00 ఆటల పోటీలు మహిళలకు మాత్రమే, సింగరేణిలో పని చేయుచున్న ఉద్యోగులకు, గృహిణులకు, వారి పిల్లలకు, యువతులకు, సింగరేణి ప్రభావిత, పరిసర ప్రాంత మహిళలకు వివిధ ఆటల పోటీలు స్థానిక జియం కాలనీ గ్రౌండ్ నందు 3.00 గంటల నుండి నిర్వహించబడునని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్,ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, డి.వై.ఎస్.సి వరప్రసాద్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, అధికారులు శ్రీనివాస్, జితేందర్ సింగ్, కర్ణ, వీరారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 11 బొగ్గు గనిలో రక్షణ ప్రతిజ్ఞ చేయించిన అధికారులు

**గోదావరిఖని, డిసెంబర్ 12, (వెలుతురు):**
జిడికే 11 ఇంక్లైన్‌లో ఘనంగా 55 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు గురువారం. అర్జీ-1 ఏరియా జీడికే 11 ఇంక్లైన్ నందు సింగరేణి స్థాయి 55 వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఇట్టి రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా చింతల శ్రీనివాస్, జి ఎం, సేఫ్టీ కార్పొరేట్,ఎస్ డి. హబీబ్ హుస్సియాన్, జి ఎం, హెచ్ ఆర్ డి, టీమ్,కన్వీనర్, డి.లలిత్ కుమార్,జి ఎం, ఆర్ జి-1 ఏరియా.కె హెచ్ ఎన్ గుప్తా,జి ఎం,భద్రత ఆర్ జి.రీజియన్, హాజరు అయి రక్షణ జెండాను ఆవిష్కరించటం జరిగింది. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది.
ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇట్టి రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగ ఈనెల9 తేదీ నుండి 17తేదీ వరకు నిర్వహించబడతాయని.ఈ రక్షణ వారోత్సవాలను ప్రతి సంవత్సరము, మర్చిపోకుండా గుర్తుచేయుటకు ఒక సమీక్షా లాంటిదని ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తుఉంటుందని తెలిపారు. చేసే పనిలో చిన్న నిర్లక్షం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిధుల,చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రక్షణ మెరుగు పరుచుటకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో గనిలో రక్షణమెరుగు
పరచుటకుతీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి చర్చించారు.
తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు జీడికే 11 ఇంక్లైన్



అండర్ గ్రౌండ్ డిస్ట్రిక్ట్ కు వెళ్ళి,కంటిన్యూస్ మైనర్ పనితీరు అక్కడ రక్షణకు సంబందించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను చేపట్టరో పరిశీలించారు. రక్షణపై ఎంత అవగాహన ఉందో తెలుసుకొనుట కోసం కార్మికులను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, చిలుక శ్రీనివాస్, ఏజెంట్, మేనేజర్ కోలా మల్లేష్ , సభ్యులు,కనకయ్య, చంద్రశేఖర్, దేశాయ్,రహమత్ అలీ,అమర్నాథ్, సత్యనారాయణ, ఆదినారాయణ, కళాధర్,చంద్రమౌళి, రవీందర్,సాయి ప్రసాద్,నాయిని శంకర్, రక్షణ కమిటీ మెంబర్స్, కార్పోరేట్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సొంత జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు

### హడ్కో నుంచి మరో రూ.12వేల కోట్ల రుణం

### అమరావతిలో ఆర్5 జోన్ పై సీఆర్‌డిఏ కీలక ప్రకటన

**అమరావతి,డిసెంబర్ 12(వెలుతురు):**
అమరావతిలో వైసీపీ ప్రభుత్వ హయంలో సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన ఆర్5 జోన్ పై కలెక్టర్ల సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ స్పష్టత ఇచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు వారి సొంత జిల్లాల్లోనే ఇంటి స్థలాలు కేటాయించనున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు సహకరించాలని కోరారు. భూములను ఎంపిక చేస్తే సీఆర్డీఏ నిధులు సమకూరుస్తుందన్నారు. రాజధానికి సంబంధించిన 15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి బ్యాంకు తమ బోర్డు మీటింగ్ లో క్లియర్ చేసిందని, డిసెంబరు 19 తేదీన ప్రపంచబ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. జనవరి నాటికి 31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందన్నారు. జూన్ లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్ మ్యాప్ ఇచ్చారని, గడచిన మూడు నెలల్లో ధ్వంసమైన పరిస్థితుల్ని గాడిన పెట్టగలిగామన్నారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయి, చాలా మెటిరియల్ దొంగిలించారని వివరించారు. రహదారులను కూడా తవ్వేశారని, యంత్రాలు కూడా పాడైపోయాయని చెప్పారు. మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి అక్కడి నుంచి మొదలు పెట్టి పునర్నిర్మాణం దిశగా అడుగులేస్తున్నట్టు వివరించారు. రాజధాని పునర్నిర్మాణంపై ఇంజనీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని, ఇప్పుడు కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామన్నారు. రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నట్టు తెలిపారు. హడ్కో కూడా మరో రూ. 11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు. కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లే అవుట్ లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామన్నారు. రాజధానిలో పనుల్లో మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కూడా ప్రపంచబ్యాంకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్ 5 జోన్ కారణంగా మాస్టర్ ప్లాన్ లో ఇబ్బందులు వచ్చాయని, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని లబ్ధిదారులకు ఆయా జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు ముందుకు రావాలి ఉందన్నారు. ఇళ్ల స్థలాల కోసం డీపీఆర్ లు సిద్ధం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయంలో అమరావతిలో పేదలకు ఇంటి స్థలాలను కేటాయించడంతో పాటు లే ఔట్ అభివృద్ధి చేయడంపై రైతులు కోర్టును ఆశ్రయించారు. 50వేల మందికి ఇంటి పట్టాలు కూడా జగన్ చేతులు మీదుగా జారీ చేశారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో ఇళ్లు లేని వారికి అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయించారు.

## రాజధాని అభివృద్ధికి అడుగులు

### ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు

### అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా మార్చేందుకు నిధులు

### వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణాలకు వెసులుబాటు

### వెసులుబాటు కల్పిస్తూ కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం

**అమరావతి,డిసెంబర్ 12(వెలుతురు):** రాజధాని అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు చేసింది. అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి రుణం మంజూరు చేసినట్టు ఏడీబీ స్పష్టం చేసింది. మొత్తం 121.97 బిలియన్ల జపనీస్ యెన్‌లను మంజూరు చేసినట్టు ఏడీబీ వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి నిధులను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణం తీసుకునేలా వెసులుబాటు కల్పిస్తూ.. కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం తెలిపింది. రూ. 15,000 కోట్లలో ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలిసి రూ. 13,500 కోట్లను రుణంగా ఇస్తున్నాయి. మిగతా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చనుంది. రూ. 13,500 కోట్ల రుణాన్ని ఐదేళ్లపాటు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఐదేళ్ల తర్వాత చెల్లింపు మొదలవుతుంది. ఆరు నెలలకు ఒక వాయిదా చొప్పున 23 సంవత్సరాలపాటు రుణం చెల్లించాలి. నిధులతో ప్రభుత్వం కీలక పనులు చేపట్టనుంది. అమరావతి ప్రాంతాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడానికి, ఆ ప్రాంత వాసుల జీవన ప్రమాణాలు పెంచడానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు మేలు చేయడానికి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈ నిధులను ప్రభుత్వం వినియోగించనుంది. ఈ రుణం మంజూరుపై ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ఫీల్డ్ నగరాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్టు వివరించారు. భవిష్యత్తులోను మరిన్ని నగరాల అభివృద్ధి జరగబోతోందని.. వాటికి అమరావతి రోల్ మాడల్‌లో మారబోతోందని వ్యాఖ్యానించారు. గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా.. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పచ్చని ప్రదేశాలు ఉండేలా చూస్తారు. నీరు, పారిశుద్ధ్య సేవలు, తక్కువ కార్బన్ రవాణా సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వరద ప్రమాదాలను తగ్గించడానికి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తారు. పెట్టుబడిదారులను తీసుకురావడంలో ప్రభుత్వానికి మద్దతు ఇస్తారు. ప్రైవేట్ పెట్టుబడిని సృష్టించి మహిళలు, యువతకు ప్రయోజనం చేకూర్చే కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు.

## నాలెడ్జి సొసైటీ లక్ష్యానికి లోబడి విద్యావ్యవస్థలో మార్పులు

### అంతర్జాతీయ విద్యాసంస్థలకు దీటుగా కరిక్యులమ్ లో మార్పులు

### కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో విద్యారంగ అభివృద్ధికి చర్యలు

### మానవ వనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 12(వెలుతురు):**
నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం... ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం.



రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి. తదనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేసి, ఎన్ఐఆర్ఎఫ్, గ్లోబల్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. సివిల్ ఏవియేషన్, గ్రీన్ ఎనర్జీ, టూరిజం రంగాల్లో భవిష్యత్ అవకాశాలను అంచనావేసి ఆయా యూనివర్సిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. స్కిల్స్, ఎంప్లాయ్ మెంట్ ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంది. ఇందుకోసం అమరావతి రాజధానిలో ఏర్పాటుచేసే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో రాష్ట్రంలోని 5 జోన్లలోని స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలను అనుసంధానిస్తాం. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్ పై దృష్టి సారించాలి. సొసైటీ అవసరాలను బట్టి స్కిల్ అప్ గ్రేడేషన్ చేపట్టాలి. ఒకేషనల్ విద్యపై దృష్టిసారించాలి. పాఠశాలల్లో రేటింగ్ మెరుగుదలకు కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేసి, విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తిచేశారు.

# ఏపీలో చాలా మంది అనర్హులకు పెన్షన్

### అనర్హుల నుంచి పెన్షన్ రికవరీ చేయండి

### ఏపీ సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,డిసెంబర్ 12(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్‌లో పెన్షన్ అణుబాంబు పేలేలా కనిపిస్తోంది. ప్రభుత్వం పెన్షన్ విషయంలో చాలా సీరియస్‌గా ఉంది. అనర్హులను పెన్షనర్ల జాబితా నుంచి తొలగించడమే కాదు.. వారికి ఇచ్చిన పెన్షన్ డబ్బులను కూడా వెనక్కి తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో చాలా మంది అనర్హులు పెన్షన్ తీసుకుంటున్నారన్న చంద్రబాబు.. ఇందుకోసం బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చారనీ, ఇలాంటి సర్టిఫికెట్లతో పెన్షనర్లుగా జాబితాలో చేరి, అక్రమంగా పెన్షన్ మనీ పొందుతున్నారని అన్నారు. ఇలాంటి వాళ్లందరి దగ్గరా పెన్షన్ మనీని రికవరీ చెయ్యాలని అధికారులకు చెప్పారు. సీఎం చంద్రబాబు మరో మాట కూడా అన్నారు. బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లపై చట్టపరంగా చర్యలు (ప్రాసిక్యూట్) తీసుకోవాలి అని అన్నారు. ప్రత్యేకంగా కొన్ని ఆస్పత్రుల నుంచే బోగస్ సర్టిఫికెట్లు వస్తున్నాయన్న చంద్రబాబు.. అలాంటి ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. మెడికల్ బోర్డుల నుంచి బోగస్ సమర్టిఫికెట్లు ఇస్తున్నారన్న చంద్రబాబు.. ఈ మొత్తం వ్యవస్థను సరిచెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనర్హులైన పెన్షనర్లను గుర్తిస్తుంది. వారిని పెన్షనర్ల జాబితా నుంచి తొలగిస్తుంది. ఈ కార్యక్రమం మార్చి 31, 2025 నాటికి పూర్తవుతుంది. ఇలా అనర్హులై, బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి పెన్షన్ పొందిన వారిని గుర్తించడమే కాదు.. వారు తిరిగి ఆ పెన్షన్ మనీని చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల అనర్హులకు ఇకపై



టెన్షన్ తప్పదు. వారు తిరిగి మనీ చెల్లించాలంటే.. వారికి ఎక్కడి నుంచి వస్తుంది? ఇది పెద్ద దుమారం రేగేలా ఉంది. అనర్హులు.. బోగస్ సర్టిఫికెట్లు ఇస్తే.. మరి అధికారులు ఎలా ఆమోదించారు? ఆ సర్టిఫికెట్లను పరిశీలించి, అవి బోగస్‌వి అని ఎందుకు గుర్తించలేదు? అధికారులు చేసిన తప్పు వల్ల.. ఇప్పుడు అనర్హులు పెన్షన్ పొందుతున్నట్లు అవుతోంది. ఇప్పుడు వారి నుంచి మనీ రికవరీ చెయ్యాలని ఆదేశిస్తే, అప్పుడు.. బోగస్ సర్టిఫికెట్లను ఆమోదించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అధికారులు అనర్హులకు పెన్షన్లు ఇచ్చారని కూటమి ప్రభుత్వం అంటోంది. మరి అప్పటి అధికారులు ఎందుకు అనర్హులకు పెన్షన్ ఇచ్చారో, ఎందుకు అనర్హులను, అర్హులుగా గుర్తించారో చెప్పాలి. ఎందుకంటే.. ఇది పెద్ద స్కామ్ లాగా కనిపిస్తోంది. 63 లక్షల మందిలో ఎంత మంది అనర్హులు ఉన్నారో తేలాలి. వారికి ప్రతీ నెలా అక్రమంగా మనీ పోతున్నట్లే. అదంతా ప్రజల డబ్బు. అక్రమంగా, అన్యాయంగా అనర్హులకు ఇవ్వడం సరైనది కాదు. అయితే, అనర్హులను అర్హులుగా చేసిన పాపం అధికారులది. కాబట్టి.. అసలు తప్పంతా అధికారుల దగ్గరే ఉన్నట్లు లెక్క. చర్యలు తీసుకుంటే వారిపై తీసుకోవాలి.

ప్రజలపై కాదనే వాదన ఉంది. మొత్తంగా పెన్షన్ల వ్యవహారం ఇప్పుడు ఏపీలో పెను దుమారం రేపుతోంది. జనవరిలో ఎంతమందికి పెన్షన్ వస్తుందో, ఎంతమందికి కట్ అవుతుందో అనేది హాట్ టాపిక్ అయ్యింది.

# స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో ముందుకు

### రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్

### ఏపీని నెం.1గా నిలబెడతాం

### సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

### 6 నెలల పాలనపై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు




**అమరావతి,డిసెంబర్ 12(వెలుతురు):**
ఆరు నెలల ప్రభుత్వ పాలనపై సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో.. ఆరు నెలలు గడిచిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు.. సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్ అనే నినాదంతో.. ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామని వివరించారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఏపీని నెం.1గా నిలబెడతామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ.. రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు.. మా బొమ్మలు కనిపించవు.. పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్ అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ.. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింప జేస్తాం' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అయితే.. కూటమి ప్రభుత్వ 6 నెలల పాలనపై వైసీపీ ఘాటైన విమర్శలు చేస్తోంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. ప్రజలు మోసం చేశారని ఆరోపిస్తోంది. 'ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారు. అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడ్డారు. మహిళలు, రైతులు, పిల్లలు, నిరుద్యోగులను నిలువునా ముంచారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు' అని వైసీపీ ఆరోపిస్తోంది. 'రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం హామీని నెరవేర్చలేదు. ప్రతి మహిళకి ఏడాదికి రూ.18,000 సాయం.. ఉచిత బస్సు ప్రయాణం లేదు. తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో అన్నీ మోసాలే కనిపిస్తున్నాయి. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు.. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తాం అని చెప్పారు. 46 లక్షల మంది తల్లుల ఎదురుచూస్తున్నారు' అని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.'ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వాటి కోసం 54 లక్షల మంది రైతన్నల ఎదురుచూస్తున్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రెండు సిలిండర్లు ఎగనామం పెట్టారు. నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి కోసం లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు' అని కూటమి ప్రభుత్వం పాలనపై వైసీపీ ఫైర్ అవుతోంది.

# విజయవాడ మీదుగా బెంగళూరుకు ప్రత్యేక రైలు

### నెల పాటు ఎనిమిది స్పెషల్ రైళ్ల పొడిగింపు

### ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రైల్వే శాఖ నిర్ణయం

**అమరావతి,డిసెంబర్ 12(వెలుతురు):**
అదనపు రద్దీని క్లియర్ చేయడానికి ఎస్ఎంవీబీ- హౌరా మధ్య విజయవాడ మీదుగా స్పెషల్ రైలు అందుబాటులోకి తెచ్చారు. ఎస్ఎంవీబీ బెంగళూరు నుంచి బయలుదేరే స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌ను (08565) రైలు అందుబాటులోకి తెచ్చారు. ఈ రైలు డిసెంబర్ 14 (శనివారం)న ఉదయం 10.15 గంటలకు ఎస్ఎంవీబీ బెంగళూరులో బయలుదేరుతోంది. ఈ రైలు మరుసటి రోజు ఆదివారం రాత్రి 9.45 గంటలకు హౌరా చేరుకుంటుంది. ఈ రైలు ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంట, గూడూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, పలాస తదితర స్టేషన్లలో ఆగుతోంది.

ఈ రైలుకు థర్డ్ ఏసీ-2, స్లీపర్ క్లాస్-9, సెకండ్ క్లాస్ లగేజ్ కమ్ గార్డ్/ దివ్యాంగజన్ కోచ్ - 2 ఉంటాయి. ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి ప్రత్యేక రైళ్లను పొడిగించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. కొచ్చువేలి (త్రివేండ్రం నార్త్) - షాలిమార్ ప్రత్యేక (06081) రైలు డిసెంబర్ 20 నుంచి జనవరి 24 వరకు అందుబాటులో ఉంటుంది. షాలిమార్ - కొచ్చువేలి (త్రివేండ్రం నార్త్) ప్రత్యేక (06082) రైలు డిసెంబర్ 23 నుండి జనవరి 27 వరకు అందుబాటులో ఉంటుంది.

ఈ రెండు రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ,



విజయనగరం తదితర స్టేషన్లలో ఆగుతాయి. తిరునెల్వేలి%-% షాలిమార్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (06087) రైలు డిసెంబర్ 19 నుంచి జనవరి 23 వరకు అందుబాటులో ఉంటుంది. షాలిమార్ - తిరునెల్వేలి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06088) రైలు డిసెంబర్ 21 నుండి జనవరి 25 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలాస తదితర స్టేషన్లలో ఆగుతాయి. పోదనూరు - బరౌని ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06055) రైలు డిసెంబర్ 21 నుండి జనవరి 25 వరకు అందుబాటులో ఉంటుంది. బరౌని - పోదనూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06056) రైలు డిసెంబర్ 24 నుండి జనవరి 28 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం తదితర స్టేషన్లలో ఆగుతాయి.

తాంబరం - సంత్రాగచ్చి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (06095) రైలు డిసెంబర్ 19 నుండి జనవరి 23 వరకు ఈ రైలు అందుబాటులో ఉంటుంది. సంత్రాగచ్చి - తాబ్రం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06096) రైలు డిసెంబర్ 20 నుంచి జనవరి 24 వరకు అందుబాటులో ఉంటుంది.

ఈ రైళ్లకు ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరు, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, పలాస తదితర స్టేషన్లలో హాల్టింగ్ ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతి మాత్రమే

### సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించిన ప్రభుత్వం

### అమరావతి చుట్టూ వివాదాల పరిష్కారానికి చర్యలు

**అమరావతి,డిసెంబర్ 12(వెలుతురు):** అమరావతి నిర్మాణం చుట్టూ వైసీపీ ప్రభుత్వం సృష్టించిన న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పరిగణించడంతో పాటు రాష్ట్ర రాజధాని అమరావతిని కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సుప్రీం కోర్టుకు వివరించింది. మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. దీంతో వివాదాన్ని ముగించాలని ఎన్డీఏ భావిస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా రాజధానిని ఖరారు చేసేలా అడుగులు వేస్తున్నారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని పరిష్కరించిన తర్వాత రాజధానిని సాధికారికంగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాజధాని మాస్టర్ ప్లాన్ అమలు చేయడంతో పాటు భూసమీకరణలో నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు చట్టపరంగా నెరవేర్చాల్సిన హామీ ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో గత ప్రభుత్వ దాఖలు చేసిన పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాజధాని నిర్మాణంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధి. భూములిచ్చిన రైతులకు భాగంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను అన్ని రకాల మౌలిక వసతులతో మూడేళ్లలో పూర్తి చేస్తామని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుతోపాటు, సుప్రీంకోర్టు జారీ చేసే ఆదేశాలకు కట్టుబడి ఉంటామని పేర్కొంది. రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు ముగింపు పలికేలా, ఇప్పటికే జరిగిన జాప్యం, నష్టాన్ని, రైతులు, రాష్ట్ర ప్రజల న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణ ముగించాలని కోరింది. అమరావతి రాజధాని అంశానికి సంబంధించిన కేసుల విచారణ గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం 16 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది. సచివాలయం కోసం శాశ్వత భవనాలు సిద్ధమైన తరువాత ప్రస్తుతం ఉన్న భవనాలను ఇతర అవసరాల కోసం వినియోగిస్తామని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయ మూర్తులు, మంత్రులు, అఖిలభారత సర్వీస్ అధికారులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల నివాసాల కోసం 2018-19లోనే భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయని సీఎస్ వివరించారు. పీ ప్రభుత్వం 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ చట్టాన్ని చేసి ఏపీసీఆర్డీఏని ఏర్పాటు చేసింది. గవర్నర్ ఆమోదముద్రతో ఆ చట్టాన్ని 2014 డిసెంబర్ 30న గెజిట్లో ప్రచురించారు. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య కృష్ణా నదివెంబడి ఉన్న 24 రెవెన్యూ గ్రామాల్లో 53,748 ఎకరాల విస్తీర్ణాన్ని రాజధాని నగర ప్రాంతంగా గుర్తించి 2014 డిసెంబర్ 30న జీఓ ఎంఎస్ నం.254ను విడుదల చేశారు. సీఆర్డీఏ చట్టంలోని సెక్షన్ 3(3)ప్రకారం మొత్తం 122 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా గర్తించారు. ఆ తర్వాత 2015 జూన్ 9న విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం. 141లో రాజధాని ప్రాంతాన్ని 122 చ.కి.మీ.కి బదులుగా 217 చ.కి.మీలుగా సవరించారు. అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ చట్టంలోని సెక్షన్ 39 ప్రకారం 2016 ఫిబ్రవరి 23న ప్రచురించింది. మాస్టర్ ప్లాన్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొన్ని హామీలు ఇచ్చింది.అమరావతిని కేవలం ప్రభుత్వ పరిపాలనా నగరంగానే కాకుండా ఆర్థిక కూడలిగా తీర్చి దిద్దుతామని రైతులకు హామీ ఇచ్చింది. అమరావతిలో కనీసం లక్ష నుంచి 1.5 లక్షల మంది నివసించేలా ఒక్కోటి వెయ్యి ఎకరాల్లో 27 టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని ప్రణాళికలో పేర్కొన్నారు. ప్రతి టౌన్ షిప్ 250 ఎకరాల చొప్పున నాలుగు భాగాలుగా విభజించి అక్కడ నివాస ప్రాంతాలకు నడిచి వెళ్లేంత దూరంలో ప్రాథమిక పాఠశాల, షాపింగ్ ఉండేలా చూస్తామని వివరించారు. కృష్ణానదికి అభిముఖంగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసి, అక్కడ అన్ని ముఖ్యమైన కార్పొరేట్, ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. 2016 ఫిబ్రవరి 23న ప్రకటించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందని నవ నగరాల ఇతివృత్తంతో దశల వారీగా 2050 వరకు ఈ ప్రక్రియ సాగుతుందని సీఎస్ అఫిడవిట్‌లో వివరించారు.



# స్పెషల్ ఖీమా సమోసా



రంజాన్ నెల ప్రారంభమైందంటే చాలు,సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకూ ఉపవాస దీక్షలు చేస్తారు ముస్లీములు. సూర్యస్తమయంలో ఉపవాసం బ్రేక్ చేసే సమయంలో అద్భుతమైన రుచులు కోరుకుంటారు. రోజంతా ఉపవాసం ఉండే వారు, మీ మనస్సులో మొదట వచ్చేదేమి. మీరు ఖచ్చితంగా బిర్యానీ మీద కాదు. మీరు నిజంగా ఒక క్రంచీ కబాబ్ లేదా యమ్మీ స్నాక్స్ నుతినడానికి ఇష్ట పడుతారు. రంజాన్ రిసిపిలలో ఒక ఉత్తమ వంటలు ఎప్పుడూ ఫ్రైడ్ లేదా స్పైసీ వంటలే. మీరు రోజంతా ఫాస్టింగ్ లో ఉన్నప్పుడు, ఎక్కువగా తినకూడదని గుర్తుంచుకోవాలి. రంజాన్ కు వివిధ రకాల వంటలు వండుతారు, వాటిలో ఒకటి ఖీమా వంటలు, ఖీమాతో సమోసా చాలా టేస్టీగా క్రిస్పీగా ఉంటుంది. దీన్ని స్నాక్‌గా కూడా తీసుకుంటారు. ఇంట్లో సహజంగా ఉపయోగించే పదార్థాలతోటే ఈ సమోసాను తయారుచేసుకోవచ్చు. మీరు మటన్‌కు బదులు, చికెన్ కూడా ఉపయోగించవచ్చు.

ట్రెడిషినల్ మరియు ఆథెంటిక్ ఖీమా సమోరిసిపిని టేస్ట్ చేసి ఎంజాయ్ చేయడానికి రంజాన్ మాసం ఒక బెస్ట్ సమయం. మరి ఈ క్విక్ రంజాన్ రిసిపిని ఎలా తయారుచేయాలో చూద్దాం...

### కావల్సిన పదార్థాలు:

కవరింగ్ కోసం: మైదా 2 cups బట్టర్ 2 స్పూన్స్ ఉప్పు , రుచికి సరిపడా పెరుగు 1 స్పూన్ నీళ్ళు : కలుపుకోవడానికి సరిపడా స్టఫింగ్ కొరకు మటన్ లేదా చికెన్ ఖీమా 500 గ్రా... నూనె 2 స్పూన్స్ సన్నగా కట్ చేసిన ఉల్లిపాయలు 2 సన్నగా తరిగిన అల్లం 2 స్పూన్స్ సన్నగా తరిగిన 2 స్పూన్స్ కొత్తిమీర తరుగు – కొద్దిగా పుదీనా (అసరమనుకుంటే) 2 స్పూన్స్ సన్నగా తరిగిన పచ్చిమిర్చి 2 స్ప్రింగ్ ఆనియన్స్ 2 స్పూన్స్ పసుపు th స్పూన్ కారం 1 స్పూన్ జీకలర్ర పొడి 1 స్పూన్ గరం మసాలా పౌడర్ స్పూన్ మటన్ స్టాక్ 1 కప్పు నూనె డీప్ ఫ్రై చేయడానికి ఉప్పు రుచికి తగినంత పంచదరా చిటికెడు.

### తయారీ:

పిండి తయారీ: 1. ముందుగా మైదా , సాల్ట్ తీసుకుని మిక్స్ చేయాలి 2.అందులో బటర్ చుంక్స్ వేయాలి 3. పెరుగు వేయాలి 4. మొత్తం మిశ్రమాన్ని మిక్స్ చేయాలి. తర్వాత నీళ్ళు పోసి మెత్తగా పిండిని కలపాలి . 5. నీళ్ళు ఎక్కువగా పోయకుండా, సరిపడా పోసి, పిండిని సాఫ్ట్ గా స్మూత్ గా కలిపి పెట్టుకోవాలి. 6.తర్వాత ఒక క్లీన్ గా ఉండే తడిబట్టను పిండిమీద కప్పి ఉంచాలి. దాదాపు అరగంట అలాగే ఉండనివ్వాలి.

### స్టఫింగ్ కోసం

1. ఖీమాను శుభ్రంగా కడిగి నీరు మొత్తం పూర్తిగా పిండేసి పక్కన పెట్టుకోవాలి. 2. పాన్ లో నూనె వేసి వేడి చేయాలి. వేడి అయ్యాక అందులో సన్నగా తరిగి పెట్టుకొన్న ఉల్లిపాయలు వేసి వేగించాలి. 3. ఉల్లిపాయలు బ్రౌన్ కలర్లో మెత్తబడేవరకూ వేగించుకోవాలి. 4. ఇప్పుడు, అందులో సన్నగా తరిగిన అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి వేసి 15నిముషాలు ఫ్రై చేసుకోవాలి. 5. తర్వాత అందులోనే శుభ్రం చేసి పెట్టుకున్న ఖీమా, ఉప్పు కూడా వేసి మిక్స్ చేస్తూ ఫ్రై చేసుకోవాలి. ఉప్పు సరిచూసుకుని వేయాలి. ముందు పిండిలో కూడా జోడించడం వల్ల స్టఫింగ్ లో తక్కువ వేసుకుంటే సరిపోతుంది. 6. ఖీమా మెత్తగా వేగిన తర్వాత అందులోనే కారం, పసుపు, మరియు జీలకర్ర వేయాలి. 7. ఇప్పుడు మొత్తం మిశ్రమం మిక్స్ చేయాలి. తర్వాత షుగర్ జోడించాలి. 8. తర్వాత మటన్ లేదా చికెన్ స్టాక్ ను పోయాలి. తక్కువ మంటలో ఉండికించాలి. మూత పెట్టి ఉడికించడం వల్ల బాగామెత్తగా , త్వరగా ఉడుకుతుంది. 9. మధ్యలో మూత తీసి చూడటం వల్ల మటన్ నుండి ఆయిల్ విడిపోయనట్లు, డ్రైగా ఉడుకుతున్నట్లు గమనించాలి. ఇలా ఉడికేటప్పుడు, గరం మసాలా జోడించి ఒక నిముషం ఫ్రై చేసుకుని స్టౌ మీద నుండి క్రిందికి దింపుకోవాలి. 10. కొత్తిమీర, పుదీనా ఆకులను మరియు స్ప్రింగ్ ఆనియన్స్ ను కూడా చల్లుల కోవాలి. 11. మొత్తం మిశ్రం మరో సారి మిక్స్ చేసి స్టఫింగ్‌కు సిద్దం చేసుకోవాలి.

### సమోసా కొరకు

1. ఇప్పుడు ముందుగా కలిపి పెట్టుకొన్న పిండి నుండి కొద్దిగా తీసుకుని, చిన్న చిన్న ఉండలు చేసి, చాపాతీల్లా రోల్ చేసుకోవాలి . 2. చపాతీలా రుద్దుకున్న తర్వాత మధ్యలోకి కట్ చేసి , ఒకదాన్ని కోన్ షేప్ లో మడత పెట్టాలి. 3. ఈ కోన్ షేస్ లో ముందుగా స్టఫింగ్ కోసం సిద్దం చేసుకున్న మిశ్రమాన్ని పెట్టాలి . 4. తర్వాత అన్ని వైపులా క్లోజ్ చేయాలి. 5. ఇలా ఫోల్డ్ చేసి పెట్టుకున్న సమోసాలను 30 నిముషాలు రిఫ్రిజరేటర్ లో స్టోర్ చేయాలి. 6. అరగంట తర్వాత డీప్ బాటమ్ పాన్ లో కొద్దిగా నూనె వేసి , కాగిన తర్వాత సమోసాలను ఒక్కటి రెండు కాగే నూనెలో వేసుకుని డీప్ ఫ్రై చేసుకోవాలి. క్రిస్పీగా గోల్డ్ బ్రౌన్ కలర్ వచ్చే వరకూ ఫ్రై చేసుకోవాలి. 7. డీఫ్ ఫ్రై చేసుకున్న తర్వాత ఎక్సెస్ ఆయిల్ ను తొలగించడానికి పేపర్ టవల్ మీద వేయాలి. తర్వాత సర్వింగ్ ప్లేట్ లోకి మార్చుకుని, మీకు నచ్చిన ఫేవరెట్ సాస్‌తో వడించాలి. అంతే రంజాన్ స్పెషల్ ఖామా సమోసా రెడీ. టమోటోసాస్, మింట్ చట్నీ మరియు పెరుగు బెస్ట్ కాంబినేషన్.

# ఈ ప్రాంతాలు భలే ఫేమస్!

రంజాన్ మాసం వచ్చిందంటే.. హైదరాబాదులో పండగే పండగ. ముస్లిం సోదరులే కాకుండా.. అన్ని మతాలవారు రంజాన్ సాంప్రదాయ వంటకాలను రుచి చూసేందుకు ఆసక్తి చూపుతారు. ఆ రుచులు ఎక్కడెక్కడ అందుబాటులో ఉంటాయో చూద్దామా!

### ఇండియాలోనే అత్యుత్తమ హలీం:

హైదరాబాద్ హలీం దేశంలోనే అత్యుత్తమైనదిగా గుర్తింపు పొందింది. గోదుమలు, మాంసం, బార్లీ, కాయధాన్యాల మిశ్రమంతో తయారు చేసే హలీం రుచి మాత్రమే కాదు, శరీరానికి కావల్సిన పోషకాలు కూడా అందిస్తుంది. హైదరాబాదులోని పిస్తా హౌస్, షా గౌజ్‌లోని హలీంకు మంచి డిమాండు ఉంది.

### పిస్తా హౌస్:

ఇక్కడ హలీమ్‌తో పాటు మటన్ బిర్యానీ, హైదరాబాదీ బిర్యానీ, సాండ్ విచ్, ఖీర్, చికెన్ బిర్యానీలు కూడా రుచి చూడండి. చార్మినార్‌లో సమీపంలో షాలిబండ రోడ్డులోని ఎస్రా హాస్పిటల్ ఎదురుగా ఉంది.

### అబ్స్ అబ్సెల్యూట్ బార్బెక్యూస్:

రంజాన్ మాసంలో అర్ధరాత్రి వేళ్లలో 15 శాతం రాయితీ ఇస్తున్నారు. జూన్ 15తో ఈ ఆఫర్ ముగుస్తుంది. మటన్ సీక్, పీతల కూరలను మిస్ కావద్దు. ఇది బంజారా హిల్స్ రోడ్ నెం.1లోని క్రిస్టే అమెథిస్ట్‌లో ఉంది.

### మీటస్కేప్:

టోలీ చౌకీలోని ఫాల్కన్ వ్యాలీలో ఉన్న మీట్ స్కేప్‌లో తాజా హలీమ్‌కు



మంచి డిమాండు ఉంది. సాయంత్రం 4 గంటల నుంచి 11 గంటల వరకు ఇక్కడ రంజాన్ ప్రత్యేక విందును ఆరగించవచ్చు.

### షాగౌజ్ కేఫ్:

టోలీచౌకీలోని సాలర్జంగ్ కాలనీలోని ఆర్టీఏ ఆఫీసు సమీపంలో ఉన్న షాగౌజ్‌కేఫ్‌లో హలీమ్‌కు మంచి డిమాండు ఉంది. అలాగే ఇక్కడి కిచడా (కిచిడీ)ను కూడా రుచిచూడండి. హైదరాబాది చికెన్ బిర్యానీ కూడా భలే రుచిగా ఉంటుంది.

### షవార్మా కార్నర్:

బంజారాహిల్స్‌లోని రోడ్ నెం.14లో ఉన్న షవార్మ కార్నర్‌లో స్పెషల్ హలీమ్ దొరుకుతుంది. ఇంకా ఫ్రెంచ్ ఫ్రైస్, షవార్మ, బక్లావా, అరేబియన్ షవార్మలు తప్పకుండా రుచి చూడండి.

### ముజ్తాబా గ్రిల్స్:

సికింద్రాబాద్‌లోని జనక్‌పూరి కాలనీలోని గర్ రాక్ ఎన్‌క్లేవ్‌లో ఉన్న ముజ్తాబా గ్రిల్స్‌లో చికెన్ హలీం రూ.80కు, మటన్ హలీమ్‌లు రూ.150కే లభిస్తాయి.

### కేఫ్ బహార్:

బషీర్ బాగ్‌లోని ఓల్ ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలో ఉన్న కేఫ్ బహార్‌లో రుచికరమైన హలీమ్, మటన్ బిర్యానీ లభిస్తుంది. ఇవిగాక ఇక్కడి చికెన్ బిర్యానీ, హైదరాబాద్ దమ్ బిర్యానీ, తందూరీ చికెన్ కూడా ట్రై చేయండి.

# రంజాన్ ప్రత్యేకం షీర్ ఖుర్మా



రంజాన్ నెల అంటే ఉపవాస దీక్షలే కాదు.. ప్రత్యేక వంటకాలకు పేరు. రంజాన్ నెల మొత్తం హలీమ్ కు క్రేజ్ ఉంటే.. పండుగ రోజు ప్రత్యేకంగా చేసుకొనే షీర్ ఖుర్మాకు అంతే క్రేజ్ ఉంటుంది. సేమియాలు, పాలు, డ్రై ఫ్రూట్స్‌తో చేసుకొనే షీర్ ఖుర్మా అంటే ఇష్టపడని వారు ఉండరు. అయితే షీర్ ఖుర్మాలో ప్రధానమైన సేమియా తయారీకి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇప్పుడంటే మిషన్లు వచ్చి సేమియా మేకింగ్ ఈజీ అయినా.. ఒకప్పుడు చేతులతోనే సేమియాను తయారు చేసేవారు. అయితే హైదరాబాద్ లో ఇప్పటికీ చేతులతోనే సేమియాను తయారు చేస్తూ నగరవాసులు తమ ప్రత్యేకతను నిలుపకుంటున్నారు.

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో చేతులతోనే సేమియాను తయారు చేస్తూ.. ఉపాధి పొందుతున్నారు. యేడాది మొత్తం సేమియాను తయారు చేసి హోల్ సేల్, రిటైల్ గా అమ్ముతున్నా.. రంజాన్ మాసంలో చేసే గిరాకీనే ప్రధానమని సేమియా తయారీదారులు చెపుతున్నారు. కొన్ని దశాబ్దాలుగా తమ కుటుంబాలు.. సేమియాను చేతులతోనే తయారు చేస్తున్నామన్నారు. మార్కెట్ లో మిషన్లతో తయారైన సేమియా తో పాటు పలు కంపెనీలకు చెందిన సేమియా వస్తున్నా.. ఇప్పటికీ చేతులతో తయారైన సేమియాకు డిమాండ్ పెరుగుతుందే తప్పా.. తగ్గడం లేదని చెప్పారు. అయితే సేమియా మేకింగ్ అంత ఈజీ కాదని.. ఎంతో కష్టపడి తాము సేమియాను తయారు చేస్తామని చెప్పారు.

ప్రతి రోజూ పది మంది కష్టపడితే.. దాదాపు 30 నుంచి 40 కిలోల సేమియాలు రెడీ అవుతాయి. డిమాండ్ లేనప్పుడు కిలో సేమియా 150 రుపాయలు ఉంటే.. రంజాన్ మాసంలో అయితే కిలో సేమియా 350 రుపాయలు పలుకుతుంది. ప్రతి యేడు సేమియా ధరలు కూడా పెరుగుతున్నాయని.. సేమియా తయారీదారులు చెపుతున్నారు. అటు చాలా మంది ఇప్పటికీ మిషన్లతో తయారైన సేమియా కంటే.. చేతితో తయారైన సేమియాను కొనడానికే ఇష్టపడుతున్నారని చెప్పారు.

బయట దొరికే సేమియాలు ఎలా తయారుచేస్తారో తెలియదనే కారణంతో చాలా మంది చేతులతో రెడీ చేసిన సేమియాలనే కొంటారు. ఈ సేమియాలను చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ దాకా ప్రతి ఒకరు తినొచ్చని అంటున్నారు. ఇక్కడ నుండి పక్క రాష్ట్రాలకు స్పెషల్ ఆర్డర్స్ పైన ఎగుమతి చేస్తారు. స్వీట్స్ తినడం ఇష్ట లేనివాళ్లు హాట్ గా కూడా రెడీ చేసుకుని తింటారు.

# పనీర్ పుదీనాకి చీక్

### కావలిసిన పదార్థాలు

ఒక కప్పు పనీర్ ముక్కలు, ఒక కట్ట పుదీన

పావు చిన్న చెంచా షాజీర, ఉడికించిన క్యారట్ ముక్కలు

పెద్ద చెంచా బీన్స్ ముక్కలు, ఒక కప్పు ఉడికించిన బంగాళా దుంప ముక్కలు, ఒక పెద్ద చెంచా సన్నగా తరిగిన పచ్చి మిరపకాయ ముక్కలు

రుచికి తగినంత ఉప్పు, ఒక కప్పు పెరుగు, సరిపడా నూనె

ముందుగా పన్నీర్‌ని సన్నగా కోసుకొని పక్కన పెట్టుకోవాలి. ఆ తరువాత పొయ్యి మీద కళాయిని పెట్టి అందులో సరిపడా వంట నూనె పోసి బాగా కాగాక అందులో ముందుగా సిద్ధం చేసుకున్న కాయగూర ముక్కలు, పుదీనా, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. ఇవి కొద్దిగా వేగిన తరువాత అందులోనే పన్నీర్ తురుము, సరిపడా ఉప్పు, షాజీరాని వేసి బాగా కలుపుకొని దించుకోవాలి. ఇది చల్లారాక దీన్ని గరిటెతో మెత్తగా చేసుకొని తందూరి ఊచ (చీక్)కి చుట్టి పెట్టాలి. చికెన్ తందూరిని వేయించినట్టు దీన్ని కూడా వేయించాలి. బాగా వేగిన తరువాత పైన పెరుగు రాయాలి. వీటిని చిన్న చిన్న ముక్కలుగా కోసుకొని సాస్‌తో కానీ పుదీనా పచ్చడితోగాని తింటే చాలా రుచిగా ఉంటుంది.



# నల్ల మిరియాల కోడి కూర

ఎముకలు లేని చికెన్ ముక్కలు 250 గ్రాములు

కరివేపాకు ఒక గుప్పెడు

నూనె రెండు టేబుల్ స్పూన్

బ్లాక్ ఆవాలు చిన్నచెంచా

పావు టీస్పూన్ సోంపు

రెండు వెల్లుల్లి ముక్కలు

ఒక స్పూన్ తురిమిన అల్లం

లేదా చిన్న ముక్కలుగా కత్తిరించి

కప్పు ఉల్లిపాయ ముక్కలు

ఒక స్పూన్ టమోటా పేస్ట్

మసాలా దినుసులు

చిన్న చెంచా జీలకర్ర

చిన్న చెంచా ధనియాలు

ఒకటి లేదా రెండు ఎండు మిర్చి, నల్ల మిరియాలు ఒక టీ స్పూన్

దాల్చిన చెక్కముక్కలు, ఆకుపచ్చ ఏలకులు



ముందుగా మసాలా దినుసులను ఒక పాన్‌లో వేసి వేయించుకొని దించి చల్లార్చుకోవాలి. అవి చల్లారిన తరువాత మిక్సిలో వేసుకొని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. పొయ్యి మీద పెద్ద పాన్ పెట్టి అందులో నూనె వేసి సన్నని మంట మీద వేడి చేసి అందులో ఆవాలు సొంపు వేసి కలిపిన తరువాత అందులో ముందుగా సిద్ధం చేసుకున్న గరం మసాలాను వేసి పది నిమిషాల పాటు వేయించుకోవాలి. అందులో ఉల్లిపాయలు, కరివేపాకు, అల్లం వెల్లుల్లి ముద్దను వేసి బాగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు గోధుమ రంగు వచ్చాక అందులో టమాట పేస్టు వేసి బాగా కలుపుకోవాలి. చివరిగా అందులో చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించిన తరవాత అందులో ఒక కప్పు నీళ్లు వేసి సన్నని మంట మీద పెట్టి 20 నిమిషాల సేపు అంటే కోడికూర ఉడికే వరకు ఉడికించుకోవాలి. ఈ సందర్భంగా ప్రతి 3 నుంచి 4 నిమిషాల లోపు ఒకసారి మూత తీసి కలుపుతూ ఉండాలి.

# ఖుబానీకా మీఠా

### కావలసినవి

ఎండుఖుబాని పండ్లు30 పండ్లను నానబెట్టిన నీళ్లుఒకటిన్నర కప్పులు పంచదారరుచికి సరిపడా బాదంపప్పురెండు టేబుల్‌స్పూన్లు

### తయారుచేసే విధానం

ఎండుఖుబాని పండ్ల(ఆప్రికాట్ల)ను రాత్రంతా నానబెట్టాలి. లేదంటే గోరువెచ్చని నీళ్లలో ఐదు గంటలు నానబెట్టినా సరిపోతుంది. ఉదయానికి ఉబ్బి మృదువ్వగా అవ్వతాయి. వీటిని నీళ్లలోంచి తీసి లోపలి గింజలు తీసేయాలి. (ఈ గింజల్ని పగులగొడితే బాదంపప్పులాంటిదే ఉంటుంది. దీన్ని తీసి పక్కన ఉంచాలా). నానబెట్టిన నీళ్లను పారబోయకుండా పక్కన ఉంచాలి. బాణలిలో పండ్లు నానబెట్టిన నీళ్లుపోసి, గింజలు తీసేసిన పండ్లను వేసి సిమ్‌లో ఉడికించాలి. అవి మృదువ్వగా అయి రంగు మారుతుంటాయి. అవసరమైతే మరి కాసిని పండ్లను నానబెట్టిన నీళ్ళ పోసి కలుపుతూ అవి మృదువ్వగా అయ్యే వరకూ ఉడికించాలి. పండ్లను గరిటెతో మెత్తగా మెదపాలి. తరువాత పంచదార వేసి సుమారు ఐదారు నిమిషాలు ఉడికించాలి. చివరగా ఖుబానీ గింజల నుంచి తీసిన బాదంపప్పుల్ని సన్నని ముక్కలుగా కోసి వేసి కలిపితే తియ్యతియ్యని ఖుబానీ కా మీఠా రెడీ. దీన్ని విడిగా తిన్నా ఐస్క్రీమ్‌తో కలిపి తిన్నా బాగుంటుంది.






## వివాహబంధంతో ఒక్కటైన కీర్తిసురేశ్ -ఆంథోని తటిల్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ –ఆంథోని తటిల్ వివాహబంధంతో ఒక్కటయ్యారు. సౌతిండియా సంప్రదాయ పద్ధతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు ఆంథోని తటిల్. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న కీర్తిసురేశ్ దంపతులకు కుటుంబసభ్యులు, ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వధూవరులిద్దరు మెరిసిపోయారు. కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్న క్షణాలకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. హ్యాష్‌ట్యాగ్ జత చేసింది కీర్తిసురేశ్. బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి కీర్తిసురేశ్ నటిస్తోన్న బేబిజాన్ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. కీర్తిసురేశ్‌కు ఇది హిందీలో తొలి సినిమా.

## 20న ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

వినూత్న కథాంశాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు కన్నడ అగ్రనటుడు ఉపేంద్ర. ఆయన పోషించే పాత్రలు కూడా విలక్షణంగా అనిపిస్తాయి. ఈ నేపథ్యంలో ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న పీరియాడిక్ ఫాంటసీ చిత్రం 'యూఐ'పై లభించింది. చాలా విరామం తర్వాత ఉపేంద్ర దర్శకత్వం వస్తున్న ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లుంటాయని మేకర్స్ తెలిపారు. సమకాలీన సమాజంలోని సంఘటనలతో పాటు భవిష్యత్తు భారతంలోని సమస్యలను కథాంశంగా



ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. లహరి ఫిల్మ్స్ పతాకంపై జి.మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. యూ/ఏ సర్టిఫికెట్ తీసుకొని తనదైన శైలిలో ఉపేంద్ర ఈ సినిమాను తెరకెక్కించారని, కొంతభాగం కథ 2040లో నడుస్తుందని, విజువల్స్ అబ్బురపరుస్తాయని చిత్ర బృందం పేర్కొంది. రీష్మా నానయ్య, మురళీశర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య తదితరులు ఈ చిత్రలో నటించారు.



## నయనతారకు నోటీసులు

'నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ ఇటీవలే మద్రాసు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. దీనిపై తాజాగా మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై జనవరి 8వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నయన్ దంపతులతోపాటు నెట్‌ఫ్లిక్స్‌కు నోటీసులు జారీ చేసింది. విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ దాన్'(2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఆ సినిమా సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారు. అందుకే అందులోని సన్నివేశాలను, పాటలను డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో.. దానికి సంబంధించిన ఎన్‌వోసీ(అనుమతి పత్రం) కోసం ఆ చిత్ర నిర్మాతైన హీరో ధనుష్‌ని డాక్యుమెంటరీ మేకర్స్ సంప్రదించారు. రెండేళ్లపాటు పోరాడినా ధనుష్ మాత్రం అందుకు అనుమతి ఇవ్వలేదు. డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌కి వస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు.



## ముఫసాలో సత్యదేవ్ వాయిస్

హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ ది లయన్ కింగ్‌కు ప్రీక్వెల్‌గా వస్తోంది ముఫాసా: ది లయన్ కింగ్. అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకత్వం వహించిన ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేయనుంది. ఈ సినిమాలో వన్ ఆఫ్ కీ రోల్ టాకా (సింహం) పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఓవర్ అందించాడు. బ్రతికిపోయాం.. మనల్ని కాపాడింది నేనే.. టాకా పాత్రకు వాయిస్ ఓవర్ అందించిన వీడియోను సత్యదేవ్ షేర్ చేశాడు. అంతేకాదు ముఫాసా ది లయన్ కింగ్ సినిమాకు పనిచేయడం పట్ల తన ఎక్జయిట్‌మెంట్‌ను అందరితో షేర్ చేసుకున్నాడు. నాకు లయన్ కింగ్ అంటే చాలా ఇష్టం. ఎప్పుడూ ఆ సినిమా చూసినప్పుడల్లా.. అందులో ఏదో ఒక పాత్రకు నేను వాయిస్ ఇవ్వాలని అనుకునేవాడిని. యానిమేషన్ సినిమాకు ఎప్పుడూ వాయిస్ ఇవ్వలేదు. కానీ తొలిసారి ఇచ్చాను. చాలా సంతోషంగా ఉంది.. అంటూ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీ తెలుగు వెర్షన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు వాయిస్ అందించాడని తెలిసిందే. హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ అందించాడు.


## వైరల్‌గా మంచు లక్ష్మి పోస్ట్

మంచు లక్ష్మి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. సందేశాత్మక పోస్ట్‌లు పెడుతుంటారు. వృత్తి, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు నెటిజన్లతో పంచుకుంటూ ఉంటారు. అయితే, ప్రస్తుతం మంచు కుటుంబంలో తీవ్ర గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ మంచు లక్ష్మి పెడుతున్న పోస్ట్‌లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నిన్న తన కుమార్తె నిర్వాణ నవ్వులు చిందిస్తున్న వీడియో షేర్ చేస్తూ.. పీస్ అని క్యాప్షన్ ఇచ్చిన మంచు లక్ష్మి.. ఇవాళ ఓ మోటివేషన్ కొటేషన్ పంచుకున్నారు. 'ఈ ప్రపంచంలో ఏదీ మనది కానప్పుడు.. ఏదో కోల్పోతావనే భయం నీకెందుకు' అంటూ ఓ రచయిత రాసిన సందేశం షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.



## అమ్మతో హ్యాపీనెస్ మార్నింగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్2. సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఓపెనింగ్ డే నుంచి నేటి వరకు వసూళ్ల వర్షంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ చిత్రం కేవలం 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై రికార్డ్ వసూళ్లతో బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తోంది. ఈ నేపథ్యంలో విజయోత్సవాల్లో పాల్గొనేందుకు అల్లు అర్జున్ టీం ఢిల్లీకి పయనమైంది. ఈ సందర్భంగా గురువారం ఉదయాన్నే తన తల్లి నిర్మలతో కలిసి ఉన్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు బన్నీ. ఎంత అందమైన ఉదయం.. బిగ్ డే.. అందమైన ప్రారంభం.. అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. అద్భుతమైన విజయాన్ని అందుకున్న కొడుకును చూసి నిర్మల గర్వంగా ఫీలవుతూ సంతోషంలో కనిపించగా.. మరోవైపు తన తల్లిని చూసి ఆనందంలో మునిగిపోయాడు బన్నీ. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో వచ్చిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.



## మీడియాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సాయిపల్లవి

అగ్ర కథానాయిక సాయి పల్లవి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ప్రేమమ్, ఫిదా, గార్గి సినిమాలతో తనకంటూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ.. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమా చేస్తుంది. అయితే సాయి పల్లవి వెజిటేరియన్ అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రసావించింది. అయితే తాజాగా బాలీవుడ్ రామాయణం సినిమా కోసం సాయి పల్లవి నాన్ వెజ్ మానేస్తుందంటూ తమిళ మీడియా ఒక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయం వివాదం అవ్వగా.. దీనిపై సాయి పల్లవి స్పందిస్తూ.. మీడియాకు వార్నింగ్ ఇచ్చింది. తమిళ అగ్ర మీడియా రామాయణ్ సినిమా గురించి రాస్తూ.. "సాయి పల్లవి ఇప్పుడు బాలీవుడ్‌లో రామాయణం అనే ప్రాజెక్ట్‌లో నటించబోతుంది. దీనికోసం షూటింగ్ ముగిసే వరకు ఎలాంటి నాన్ వెజ్ ముట్టుకోకుడదని తాను నిర్ణయించుకున్నట్లు తెలిపింది. అలాగే మంసాహారం తినకుండ విదేశాలకు వెళ్లినప్పుడు తనతో పాటు చెఫ్‌ను కూడా వెంట తీసుకువెళుతుంది. ఈ చెఫ్ సాయిపల్లవి కోసం వెజ్ డిన్నర్ తయారు చేస్తారు" అంటూ రాసుకోచ్చింది. అయితే దీనిపై ఘాటుగా స్పందించింది సాయి పల్లవి చాలా సార్లు, దాదాపు ప్రతిసారి.. నా మీద వచ్చే పుకార్లు లేదా తప్పుడు వార్తలను పట్టించుకోను. ఈ విషయం దేవునికి కూడా తెలుసు. ముఖ్యంగా నా సినిమా రిలీజ్‌లు, అనౌన్స్‌మెంట్‌లు వచ్చినప్పుడు ఇలాంటివి ఎక్కువగా వ్యాపిస్తాయి. అయితే ప్రతిసారి ఇలా అవుతుంటే మాత్రం స్పందించక తప్పదు. నెక్స్ట్ టైం ఇలాంటి తప్పుడు వార్తలను అగ్ర మీడియాలు కానీ వాటికి చెందిన సోషల్ మీడియా పేజీలు కానీ ప్రచురిస్తే నా తరపు నుంచి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అంటూ సాయి పల్లవి రాసుకోచ్చింది.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com